


# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక




సంపుటి: 4 సంచిక: 303, పేజీలు - 08

శనివారం, మార్చి 22, 2025 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

# బీఆర్ఎస్ టార్గెట్ ఎవరు?

## - నోరు మెదపని గులాబీ బాస్ - అయోమయంలో పార్టీ క్యాడర్

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) రాజకీయాల్లో మౌనం కూడా ఓ భాషే అంటారు రాజకీయ విశ్లేషకులు. మౌనం చాలా సమస్యలకు పరిష్కారం అంటారు. మౌనం అనేక భావాలకు ప్రతీక అని ఎవరికి నచ్చిన భావాన్ని వారు తీసుకోవచ్చని కూడా అంటారు. రాజకీయ మౌనం పాటిస్తూ అప్పుడప్పుడు పార్టీ క్యాడర్ కు సంకేతాలు పంపుతున్న గులాబీ బాస్ కేసీఆర్ తీరు ఆ పార్టీలో చర్చకు దారి తీస్తోంది. ఎందుకంటే గతంలో ద్విముఖ పోటీగా తెలంగాణ రాజకీయాలు ఉండేవి. అందులో నెంబర్ వన్ పార్టీగా బీఆర్ఎస్, ఆ తర్వాతి స్థానాల కోసం కాంగ్రెస్, బీజేపీలు పోటీ పడ్డాయి. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక నెంబర్ గేమ్ మారింది. పోటీలోకి బీజేపీ వచ్చింది. బీఆర్ఎస్ ది రెండో స్థానమో లేక మూడో స్థానమో తెలియని పరిస్థితి ఉంది. సాంకేతికంగా గత ఎన్నికల్లో ఎమ్మెల్యేలను బట్టి చూస్తే బీఆర్ఎస్ ది రెండో స్థానం. కాని ఆ తర్వాత జరిగిన రాజకీయ పరిణామాలను బట్టి గులాబీ పార్టీ ఏ స్థానంలో ఉంది అన్న ప్రశ్న తలెత్తుతోంది.

**-తెలంగాణలో మారుతున్న రాజకీయ సమీకరణాలు**

పదేళ్ల అధికార రాజకీయాలు సాగించిన బీఆర్ఎస్ కు గత శాసన సభ ఎన్నికల్లో గట్టి దెబ్బ తగిలింది. ముచ్చటగా మూడో సారి అధికారంలోకి వచ్చి హ్యాట్రిక్ రికార్డ్ కొడదామనుకున్న కారు పార్టీకి కాంగ్రెస్ బ్రేకులు వేసి అధికార పీఠాన్ని తన్నుకుపోయింది. ఆ తర్వాత వచ్చిన పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఒక్కటంటే ఒక్క ఎంపీ సీటు గెలవలేక చతికల పడింది. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ 8 ఎంపీలు గెలిస్తే, బీజేపీ కూడా మిగతా 8 ఎంపీలను గెలుపించుకోగలిగింది. ఎం.ఐ.ఎం పార్టీ ఒక స్థానంలో గెలిచింది. పార్లమెంట్ లో గులాబీ ప్రాతినిధ్యమే లేకపోయిన పరిస్థితి. మరో వైపు బీజేపీ క్రమ క్రమంగా తన బలం పెంచుకుంటూ వస్తోంది. ఇటీవల జరిగిన 3 ఎమ్మెల్సీ స్థానాల్లో ఎన్నికలు జరిగితే రెండు స్థానాల్లో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీని కాదని బీజేపీ గెలుచుకుంది. ఈ గెలుపు అటు కాంగ్రెస్ ను, ఇటు బీఆర్ఎస్ ను షాక్ కు గురిచేస్తోంది. అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో ఎక్కువ మంది ఎమ్మెల్యేలను బీజేపీ గెలిపించుకుంది, పార్లమెంట్ ఎన్నికల్లో 8 మందిని గెలిపించుకుంది. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఇద్దరిని ఇలా బీజేపీ క్రమ క్రమంగా చాప కింద నీరులా తెలంగాణలో తన బలం పెంచుకుంటూ పోతోంది.

2లో..

### హనీట్రాప్ గొడవతో

# అసెంబ్లీలో రచ్చ

## - 18 మంది బీజేపీ ఎమ్మెల్యేలు సస్పెండ్



**బెంగుళూరు (ప్రశ్న న్యూస్)** గత కొంత కాలంగా కర్ణాటక అసెంబ్లీ సమావేశాల్లో హనీట్రాప్ అంశం తీవ్ర చర్చకు వస్తోంది. ముఖ్యంగా శుక్రవారం జరిగిన చర్చల్లో బీజేపీ నేతలు మరోసారి హనీట్రాప్ అంశాన్ని లేవనెత్తారు. దీనిపై సీబీఐ దర్యాప్తు చేయాలని డిమాండ్ చేశారు. అంతా ఒకేసారి మాట్లాడడం, ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేయడంతో గందరగోళం ఏర్పడింది. దీంతో సభా కార్యక్రమాలకు అడ్డు పడిన 18 మంది బీజేపీ ఎమ్మెల్యేలపై సస్పెన్షన్ విధించారు స్పీకర్. ముఖ్యంగా వీరిని 6 నెలల పాటు సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించారు. కర్ణాటకకు చెందిన 48 మంది ఎమ్మెల్యేలు

2లో..

### బీఆర్ఎస్ పదేళ్లలో

# రూ.16.70 లక్షల కోట్లు ఖర్చు చేసింది

- లక్షల కోట్లు ఖర్చు చేసి బీఆర్ఎస్ ఏం నిర్మించిందని ప్రశ్న
- ఆర్థిక క్రమశిక్షణ లేకుండా అప్పులు తెచ్చిందని ఆరోపణ
- లక్ష కోట్లు ఖర్చు చేసి నిర్మించిన కాళేశ్వరం కూలిపోయిందన్న ఉప ముఖ్యమంత్రి



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణలో గత పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రూ. 16.70 లక్షల కోట్ల నిధులు ఖర్చు చేశారని, అయితే ఆ మొత్తంతో ఏం నిర్మించారో, ఏం సాధించారో చెప్పాలని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క ప్రశ్నించారు. కేసీఆర్ నేతృత్వంలోని గత ప్రభుత్వం ఆర్థిక క్రమశిక్షణ పాటించకుండా విచ్చలవిడిగా అప్పులు చేసిందని ఆయన ఆరోపించారు. బడ్జెట్‌పై చర్చ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, లక్షల కోట్లు ఎందుకు ఖర్చు చేశారో చెప్పాలని నిలదీశారు. నాగార్జున సాగర్ నిర్మించారా శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నిర్మించారా ఔటర్ రింగ్ రోడ్డు నిర్మించారా

2లో..

### ఏడు కొండలు..

# వెంకటేశ్వరస్వామి సొంతం

- తిరుమలలో సీఎం చంద్రబాబు కీలక సమీక్ష 2లో..
- భక్తులకు స్వయంగా వడ్డిస్తే కలిగే తృప్తి వెలకట్టలేనిదని వెల్లడి
- గత ఐదేళ్లలో అనేక దారుణాలు జరిగాయని వ్యాఖ్యలు
- తిరుమల నుంచే ప్రక్షాళన ప్రారంభించామని స్పష్టీకరణ



# మాట ఇచ్చారు, నిలబెట్టుకున్నారు

## - ఎస్సీ వర్గీకరణ తీర్మానంలో చంద్రబాబే కీలకం

**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఎస్సీ వర్గీకరణపై ఏపీ శాసనసభ ఏకగ్రీవ తీర్మానం చారిత్రక విజయం అని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ అన్నారు. ఎస్సీ వర్గీకరణపై ఏకగ్రీవ తీర్మానంలో సీఎం చంద్రబాబు నాయుడుదే కీలకపాత్ర అని కొనియాడారు. 1997-98లో తొలిసారి తీర్మానం ప్రవేశపెట్టిన ఘనత సీఎం చంద్రబాబు నాయుడుకే దక్కింది అని అన్నారు. 30 ఏళ్ల పోరాటంలో అమరులైన వారికి ఈ విజయం అంకితం ఇస్తున్నట్లు ప్రకటించారు. తమ ఉద్యమంలో న్యాయం ఉందనేందుకు ఏకగ్రీవ తీర్మానాలే నిదర్శనం అని చెప్పుకొచ్చారు. ఎన్ని ఒత్తిళ్లు వచ్చినా చంద్రబాబు న్యాయంవైపే నిలబడ్డారు. ఇచ్చిన మాట కోసం సీఎం చంద్రబాబు నాయుడు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు అని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ తెలిపారు.

**- చంద్రబాబు తల్లి ఆశీస్సులతో ఉద్యమం**



ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 1996లో తమ సభకు వచ్చి ఎస్సీ వర్గీకరణకు తొలిసారి హామీ ఇచ్చారు అని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ గుర్తు చేశారు. ఎస్సీ వర్గీవరణ కోసం చంద్రబాబు నాయుడు చిత్తశుద్ధితో కృషి చేశారు అని చెప్పుకొచ్చారు. చంద్రబాబు తల్లి ఆశీస్సులు తీసుకుని

2లో..

### సీఎం రేవంత్‌తో మల్లారెడ్డి,

# హరీష్ రావు సమావేశాలు

## - అలాంటిదేమీ లేదని వివరణ

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) రాజకీయాలు అంటే ఊహాతీతం. ఎప్పుడు ఎవర్ని ఎందుకు కలుస్తారో చెప్పలేం. అలాంటి సమావేశాలు శుక్రవారం చోటు చేసుకున్నాయి. సీఎం రేవంత్ రెడ్డిని హరీష్ రావు కలిశారు. ఆయనతో పాటు పద్మారావు కూడా ఉన్నారు. వీరిద్దదరూ సీఎంను ఎందుకు కలిశారో తెలియదు కానీ పద్మారావు మాత్రం తన నియోజకవర్గ సమస్యపై కలిసేందుకు రేవంత్ చాంబర్ కు వెళ్లామన్నారు. పద్మారావు నియోజకవర్గం సికింద్రాబాద్‌లో కేసీఆర్ మంజూరు చేసిన హై స్కూల్, కాలేజీ పనులను వెంటనే ప్రారంభించాలని సీఎం దగ్గరకు వెళ్ళామమని పద్మారావు మీటింగ్ తరవాత మీడియా ప్రతినిధులక



చెప్పారు. అయితే తాము వెళ్లే సరికి సీఎం రూమ్ నిండా జనం ఉన్నారని తాము ఆయనతో ఏమీ మాట్లాడలేదన్నారు.

2లో..

### హిందీ ఏ భాషకూ

# పోటీ కాదు

## - రాజకీయంగా లబ్ధి పొందేందుకే భాషా వివాదం



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** హిందీ ఏ భాషకూ పోటీ కాదని, అది అన్ని భాషలకూ సోదర భాష అని కేంద్ర మంత్రి అమిత్ షా స్పష్టం చేశారు. రాజకీయంగా లబ్ధి పొందేందుకు, అవినీతిని కప్పిపుచ్చుకునేందుకే కొన్ని పార్టీలు భాషా అంశాన్ని తెరపైకి తెస్తున్నాయని ఆయన ఆరోపించారు. భాష పేరిట దేశంలో ఇదివరకే చాలా విభజన జరిగిందని, ఇకపై ఎంతమాత్రం అలా జరగనివ్వబోమని ఆయన అన్నారు. రాజ్యసభలో ఆయన మాట్లాడుతూ, కొన్ని రాజకీయ పార్టీలు తమ స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం భాషను వివాదాస్పదం చేస్తున్నాయని మండిపడ్డారు. భాష పేరుతో వారు తమ అవినీతిని కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. దేశంలోని అన్ని భాషలూ భారత్‌కు ఒక నిధి వంటివని ఆయన అభివర్ణించారు. భాష పేరిట విభజన తీసుకువచ్చేందుకు చేసే ప్రయత్నాలు ఏవీ సఫలం కావని అమిత్ షా పేర్కొన్నారు.
మోదీ ప్రభుత్వం రాజ్యభాషా విభాగాన్ని ఏర్పాటు

2లో..

# విద్యుత్ ఛార్జీల పెంపుపై క్లారిటీ

## - వేసవి వేళ కీలక ప్రకటన

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) ఎండా కాలం మొదలైంది. తెలంగాణలో భానుడ భగభగా మండిపోతున్నాడు. వేసవి కాలం మొదట్లోనే అధిక ఉష్ణోగ్రతలతో నిప్పులు కురిపిస్తున్నాడు. బయట ఎండలు, వేడిగాలులు ఇంట్లో ఉక్కపోతతో జనాలు ఇప్పుడే ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఇన్ని రోజులు మూలకు పడిన కూలర్లను జనాలు బయటికి తీసి నీళ్లు నింపేస్తున్నారు. ఏసీల వాడకం కూడా పెరిగిపోయింది. ఈ పరిణామాలన్నింటితో రాష్ట్రంలో విద్యుత్ వాడకం కూడా గరిష్ఠానికి చేరుకునే అవకాశాలున్నాయి. ఈ నేపథ్యంలో గత కొన్ని రోజులుగా తెలంగాణలో విద్యుత్ ఛార్జీల పెంపు విషయం సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. కొందరైతే విద్యుత్ ఛార్జీల



పెంచేందుకు ఇప్పటికే ప్రతిపాదనలు సిద్ధమయ్యాయని సీఎం రేవంత్ రెడ్డి సంతకం పెట్టటమే తరువాయి

2లో..

### తెలంగాణలో

# చల్లబడిన వాతావరణం

## - పలు జిల్లాల్లో గాలివాన, వడగండ్ల బీభత్సం

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్రంలో ఒక్కసారిగా వాతావరణం మారిపోయింది. శు క్రవారం వరకు తీవ్రమైన ఎండలు, ఉక్కపోతతో సతమతమైన రాష్ట్ర ప్రజలు వర్షాలు, చల్లని గాలులతో సేద తీరుతున్నారు. శుక్రవారం ఉదయం నుంచి ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నప్పటికీ మధ్యాహ్నం నుంచి వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురిశాయి. మరికొన్ని చోట్ల వడగండ్ల వానలు కురిశాయి. ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్ జిల్లాల్లోని చాలా చోట్ల వర్షం కురిసింది. మరికొన్ని చోట్ల వడగండ్ల వానలు పడటంతో పంటలు దెబ్బతిన్నాయి. కొన్ని చోట్ల ఇళ్లు కూడా దెబ్బతిన్నాయి. నిజామాబాద్ జిల్లాలోని దర్పల్లి, ఇందల్వాయి మండలాల్లో వర్షం కురిసింది.



దర్పల్లిలోని వాడి గ్రామంలో వడగండ్ల వాన కురిసింది. దీంతో వరిధాన్యం నేలరాలింది. కరీంనగర్ జిల్లాలోని చొప్పదండి మార్కెట్లో మొక్కజొన్న తడిసిపోయింది. మెదక్ పట్టణం, పాపన్నపేట మండలాల్లో ఈదురుగాలులు, ఉరుములు మెరుపులతో

2లో..

# అప్పులు ఘనం.. అభివృద్ధి శూన్యం

## - కవిత ఆధ్వర్యంలో బీఆర్ఎస్ ఆందోళన




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్రంలో బడ్జెట్ సమావేశాల సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీల వినూత్న నిరసనలు కొనసాగుతూనే ఉన్నాయి. బడ్జెట్ సమావేశాల నాడు ప్రారంభమైన

2లో..

# హనీట్రాప్ గొడవతో అసెంబ్లీలో రచ్చ

హనీ ట్రాప్‌లో చిక్కుకుపోయారంటూ ఆ రాష్ట్ర సహకార శాఖ మంత్రి కేఎన్ రాజన్న ఇటీవల అసెంబ్లీలో ప్రకటించడగా తీవ్ర దుమారం రేగుతోంది. వీరందరికి సంబంధించిన అసభ్య వీడియోలు, సంభాషణలు సీడీలు, పెన్‌డ్రైవ్‌లలో ఉన్నాయని చెప్పారు. ఇది ఏ ఒక్క పార్టీకో పరిమితమైన విషయం కాదని అధికార పక్షం సహా విపక్షాలకు చెందిన శాసన సభ్యులు సైతం ఇందులో బాధితులుగా ఉన్నారని తేల్చి చెప్పారు. ఈయన మాట్లాడేకంటే ముందే మంత్రి సతీష్ జార్కిహోళీ మాట్లాడుతూ ఓ మంత్రి రెండుసార్లు హనీ ట్రాప్ యత్నం జరిగిన విషయం నిజమేనని తేల్చి చెప్పారు. అయితే ఇది కర్ణాటకకు కొత్త కాదని రాజకీయ ప్రయోజనాల కోసం కొంత మంది వీటిని వాడుకుంటున్నారని పేర్కొన్నారు. వీరిద్దరూ చేసిన కామెంట్లపై సమావేశాలు జరిగిన ప్రతీసారి చర్చ సాగుతోంది. ముఖ్యంగా శుక్రవారం శాసన సభ్యుల జీతాల పెంపు, ముస్లిం కోటా బిల్లును పాస్ చేయడంతో బీజేపీ నేతలు మరింత గొడవ చేశారు. హనీ ట్రాప్ అంశాన్ని పక్కన పెట్టి బిల్లులు పాస్ చేయడం సరికాదంటూనే ఈ అంశంపై సీబీఐ దర్యాప్తు చేయించాలని కోరారు. ఇలా అసెంబ్లీలో గందరగోళం కొనసాగింది. దీంతో సభా కార్యక్రమాలకు అడ్డు పడిన 18 మంది బీజేపీ ఎమ్మెల్యేలపై సస్పెన్షన్ విధిస్తూ స్పీకర్ తీర్మానం చేశారు. 6 నెలల పాటు వారిని సస్పెండ్ చేస్తున్నట్లు వివరించారు. దీంతో వారిని వెంటనే మార్షల్స్ బలవంతంగా బయటకు పంపించారు. సస్పెన్షన్ ఉత్తర్వుల ప్రకారం ఈ 18 మంది ఎమ్మెల్యేలు అసెంబ్లీ హాల్, లాబీ, గ్యాలరీలోకి రాకూడదు. వారు ఏ స్టాండింగ్ కమిటీ సమావేశంలో కూడా పాల్గొనకూడదు. అసెంబ్లీ ఎజెండాలో వారి పేర్లతో ఎలాంటి అంశం లిస్ట్ కాకూడదు. అంతేకాకుండా ఈ 6 నెలల పాటు వారికి రోజువారీ జీత భత్యాలు కూడా పొందలేరు

# బీఆర్ఎస్ పదేళ్లలో రూ.16.70 లక్షల కోట్లు ఖర్చు చేసింది

**- పోటీ ఎవరితో అన్న మీమాంసలో గులాబీ దళం**

విమానాశ్రయం నిర్మించారా అంటూ ఆయన ప్రశ్నల వర్షం కురిపించారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు ఒక్కదానికే లక్ష కోట్ల రూపాయలు ఖర్చు చేశారని, అదీ కూలిపోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. లక్షల కోట్ల అప్పులు తెచ్చి ఏం చేశారని ఆయన ప్రశ్నించారు. సింగరేణికి కూడా రూ. 77 వేల కోట్లు బకాయిలు పెట్టి పోయారని ఆరోపించారు. అసెంబ్లీ ఆమోదం లేకుండానే రూ. 2.30 లక్షల కోట్లను ఖర్చు చేసిన విషయాన్ని కాగ్ వెల్లడించిందని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. పదేళ్లలో ఏ గ్రామంలో అయినా డబుల్ బెడ్రూం ఇళ్లను నిర్మించారా అని ఆయన ప్రశ్నించారు. గత ప్రభుత్వం భారీ బడ్జెట్‌ను ప్రవేశపెట్టినప్పటికీ, నిధులను పూర్తిగా ఖర్చు చేయలేదని ఆయన ఆరోపించారు. ఔటర్ రింగ్ రోడ్డును రూ. 7 వేల కోట్లకే 30 ఏళ్ల కాలానికి అమ్మేశారని ఆరోపించారు. తద్వారా భవిష్యత్తులో ప్రభుత్వానికి వచ్చే ఆదాయాన్ని కూడా ముందే తీసుకున్నారని విమర్శించారు. నెరవేర్చలేని హామీలు ఇచ్చి కేసీఆర్ ప్రజలను మోసం చేశారని దుయ్యబట్టారు. 2016-17లో రూ. 8 వేల కోట్లు, 2018-19లో రూ. 40 వేల కోట్లు, 2021-22లో రూ. 48 వేల కోట్లు, 2022-23లో రూ. 52 వేల కోట్లు, 2023-24లో రూ. 58,571 కోట్లు ఖర్చు చేయలేదని ఆయన పేర్కొన్నారు.

# ఏడు కొండలు..వెంకటేశ్వరస్వామి సొంతం

తిరుమల (ప్రశ్న న్యూస్) ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. తిరుమల ఏడుకొండలకు సమీపంలో తలపెట్టిన ముంతాజ్ హోటల్ ప్రాజెక్టు అనుమతులు రద్దు చేసింది. ఈ విషయాన్ని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు. మనవడు నారా దేవాన్ష్ పుట్టినరోజు సందర్భంగా సీఎం చంద్రబాబు కుటుంబ సభ్యులతో కలిసి తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. అనంతరం వెంగమాంబ అన్నదాన కేంద్రంలో దేవాన్ష్ పేరుతో అన్నదానం నిర్వహించారు. అనంతరం తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులతో సమీక్ష జరిపారు చంద్రబాబు. ఈ సందర్భంగా పలు కీలక వివరాలు వెల్లడించారు. కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీనివాసుడు నెలవైన ఏడు కొండల్లో ఎలాంటి అపవిత్ర కార్యక్రమాలు జరగకూడదని చంద్రబాబు అభిప్రాయపడ్డారు. తిరుమలలో పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు. ఈ క్రమంలోనే ఏడుకొండలకు సమీపంలో వాణిజ్య కార్యకలాపాల అంశం గురించి మాట్లాడిన చంద్రబాబు ఏడుకొండలకు ఆనుకుని ముంతాజ్ హోటల్ నిర్మాణానికి ప్రభుత్వం ఇచ్చిన అనుమతులు రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. 35.32 ఎకరాల విస్తీర్ణంలో ముంతాజ్ హోటల్ నిర్మించాలని తొలుత ప్రణాళికలు రచించారు. హోటల్ యాజమాన్యం కేవలం శాఖాహారం మాత్రమే అందించాలని నిర్ణయించింది. అయితే ఏడుకొండలకు సమీపంలో ఎలాంటి ప్రైవేట్ కమర్షియల్ నిర్మాణాలకు అనుమతులు ఇవ్వకూడదని ఏపీ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. ఏడుకొండల సమీపంలో ఎలాంటి కమర్షియలైజేషన్‌కు అనుమతులు ఇవ్వమని తెలిపారు. మరోవైపు పవిత్రమైన ఏడుకొండలకు సమీపంలో ఇలాంటి రిసార్ట్ నిర్మాణం ఏమిటంటూ ఇటీవల వ్యతిరేకత పెరుగుతోంది. తిరుపతిలో స్వామీజీలు కూడా ఆందోళన చేపట్టిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే ముంతాజ్ హోటల్ అనుమతులు రద్దు చేస్తున్నట్లు చంద్రబాబు నాయుడు ప్రకటించడం ప్రాధాన్యం సంతరించుకుంది. మరోవైపు టీటీడీ ఉద్యోగుల విషయంలో చంద్రబాబు కీలక ప్రకటన చేశారు. తిరుమల శ్రీవారి ఆలయంలో కేవలం హిందువులను మాత్రమే ఉద్యోగాల్లో నియమిస్తామన్నారు. టీటీడీలో ఇతర మతస్థులు ఎవరైనా ఉద్యోగాలు చేస్తూ ఉంటే వారి మనోభావాలు దెబ్బతినకుండా ఇతర శాఖల్లోకి బదిలీలు చేస్తామని చంద్రబాబు ప్రకటించారు. ఇక దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల రాజధానుల్లోనూ శ్రీవారి ఆలయాలను నిర్మిస్తామని చంద్రబాబు తెలిపారు.

# మాట ఇచ్చారు, నిలబెట్టుకున్నారు

1997లో పాదయాత్ర ప్రారంభించానని గుర్తు చేశారు. ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్రమంత్రులు అమిత్‌షా, కిషన్‌రెడ్డి, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడులు తనకు అండగా నిలిచారు అని మంద కృష్ణమాదిగ చెప్పుకొచ్చారు. మాదిగల ఉద్యమాన్ని గుర్తుచేస్తూ జనసేన అధినేత పవన్ కల్యాణ్ కూడా మద్దతిచ్చారు అని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ చెప్పుకొచ్చారు.

**- వినతిపత్రం ఇచ్చేందుకు కూడా జగన్ అనుమతినివ్వలేదు**

మరోవైపు వైసీపీపైనా..వైఎస్ జగన్‌పైనా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. జగన్ ఉంటే ఎస్సీ వర్గీకరణను ఇక చూసేవాళ్లం కాదు అని చెప్పుకొచ్చారు. కనీసం వినతిపత్రం ఇచ్చేందుకూ జగన్ మాకు అనుమతి ఇవ్వలేదు అని అన్నారు. ఎస్సీ వర్గీకరణపై తమ అభిప్రాయాన్ని వైసీపీ ఇంకా చెప్పలేదు అని ధ్వజమెత్తారు. చంద్రబాబు నాయుడు చతురత వల్లే తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదం పొందింది అని చెప్పుకొచ్చారు. ఎస్సీ వర్గీకరణ విషయంలో సీఎం చంద్రబాబు నాయుడు సామాజిక న్యాయం చేశారు అని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ పేర్కొన్నారు.

# అప్పులు ఘనం.. అభివృద్ధి శూన్యం

నిరసన పర్వం ఇంకా కొనసాగుతోంది. రోజుకు ఒక అంశం పైన నిరసన వ్యక్తం చేస్తున్న గులాబీ పార్టీ సభ్యులు రాష్ట్రంలో ప్రజా సమస్యలను పరిష్కరించడం లేదని ప్రభుత్వ వైఖరిని తూర్పారబడుతున్నారు. శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పైన శాసనమండలి ఆవరణలో ఎమ్మెల్సీ కవితతో పాటు నిరసన వ్యక్తం చేశారు. అప్పులు ఘనం అభివృద్ధి శూన్యం అంటూ రేవంత్ సర్కార్ తీరుపై విరుచుకుపడ్డారు. అప్పులు ఆకాశంలో ఉంటే, అభివృద్ధి పాతాళంలో ఉంది అంటూ నినాదాలు చేస్తూ రాష్ట్ర అభివృద్ధికి ప్రభుత్వం చేస్తుందేమీ లేదని స్పష్టం చేశారు. గడిచిన ఏడాది కాలంలో రాష్ట్ర ప్రభుత్వం 1 లక్ష 58 వేల కోట్ల రూపాయల అప్పు చేసింద,ని ఇంత అప్పు చేసి ఎంతమంది మహిళలకు 2,500 ఇచ్చారో చెప్పాలన్నారు. ఎంతమందికి తులం బంగారం ఇచ్చారు, ఎంతమంది వృద్ధులకు 4000 రూపాయలు పింఛన్ ఇచ్చారు అంటూ రేవంత్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఇప్పటివరకు నెరవేర్చలేదని దుయ్యబట్టారు. ఇక మరోవైపు రాష్ట్ర వ్యాప్తంగా అనేక ప్రాంతాలలో బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆందోళనలు కొనసాగుతున్నాయి.

రాష్ట్రంలో అనేక ప్రాంతాలలో సాగునీరు అందక చేతికొచ్చే పంటలు ఎండిపోతున్నాయని, ఎండిన వరి కంకులతో బీఆర్ఎస్ పార్టీ నేతలు రోడ్లపై బైఠాయించి ధర్నాలు చేస్తున్నారు. తాజాగా జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని వి ఎస్ ఆర్ నగర్ వద్ద రైతులతో కలిసి బిఆర్ఎస్ నేతలు ధర్నా నిర్వహించారు. సాగునీటి సౌకర్యం లేక పంటలు ఎండిపోతున్నాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు. గోదావరి జలాలను ఈ ప్రాంతాలకు తరలించి సాగునీటిని అందించాలని ఎన్నిసార్లు డిమాండ్ చేసినా పట్టించుకునే వారు లేరని మండిపడ్డారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ వంటి కార్యక్రమాలతో సాగునీటికి తాగునీటికీ ఇబ్బంది లేకుండా చూశారని, కానీ ప్రస్తుతం ఆ పరిస్థితి లేదన్నారు.

# సీఎం రేవంత్‌తో మల్లారెడ్డి, హరీష్ రావు సమావేశాలు

తాము తీసుకెళ్లిన పేపర్లను వేం నరేందర్ రెడ్డికి ఆ పేపర్ ఇచ్చి వచ్చేసామని పద్మారావు తెలిపారు.

**- పద్మారావు పిలిస్తేనే వెళ్లానన్న హరీష్ రావు**

తాను రేవంత్ చాంబర్ కు ప్రత్యేకంగా తాను వెళ్లలేదని పద్మారావు రమ్మన్నాడని నేను వెళ్లానని అంతే అని హరీష్ రావు వివరణ ఇచ్చారు. అక్కడ ఎవరితోనూ మాట్లాడలదేన్నారు. అయితే ఇలాంటి కీలక సమయంలో సీఎంను విడిగా కలవడం వల్ల ఎలాంటి ప్రచారాలు జరుగుతాయో వీరిద్దరికీ తెలియనిదేం కాదని అనుకోవచ్చు. అందుకే అడగకుండానే మీడియా ప్రతినిధులు చిట్ చాట్ లో వివరణ ఇచ్చారు.

**- మెడికల్ కాలేజీలో సీట్ల పెంపు కోసం కలిశామన్న మల్లారెడ్డి, రాజశేఖర్ రెడ్డి**

మరో వైపు మల్లారెడ్డి, ఆయన అల్లుడు రాజశేఖర్ రెడ్డి కూడా సీఎం రేవంత్ ను కలిసారు. ఇటీవలి కాలంలో రేవంత్ తో సంబంధాల కోసం వీరిద్దరూ గట్టిగానే ప్రయత్నిస్తున్నారు. అప్పట్లో కాంగ్రెస్ పార్టీలో చేరుతారన్న ప్రచారం కూడా జరిగింది. మల్లాటడ్డి కి చెందిన కాలేజీల ఆక్రమణలను కూడా అప్పట్లో జోరుగా కూల్చివేశారు. తర్వాత పరిస్థితులు నెమ్మదించాయి. తాము రాజకీయ పరమైన అంశాలతో కలవలేదని మెడికల్ కాలేజీ సీట్ల పెంపు గురించి కలిశామని మల్కాజిగిరి ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి మీడియాకు చెప్పారు. మెడికల్ కాలేజీ సీట్ల పెంపు విషయంలో రాష్ట్ర ప్రభుత్వ పాత్ర పరిమితంగా ఉంటుంది. అయినా సహకరించాలని కోరేందుకు కలిసినట్లు చెప్పారు.

**- అసెంబ్లీలో ప్రభుత్వంపై విరుచుకుపడిన బీఆర్ఎస్**

అయితే అసెంబ్లీలో ప్రభుత్వంపై బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు విరుచుకుపడుతున్నారు. బడ్జెట్ పై ప్రసంగంలో హరీష్ రావు, రేవంత్ ను తీవ్ర స్థాయిలో విమర్శించారు. సీఎంను ఎవరైనా కలవొచ్చు కానీ ప్రతీ భేటీలోనూ రాజకీయాలు వెదకలేమని కాంగ్రెస్ తో పాటు బీఆర్ఎస్ వర్గాలు చెబుతున్నాయి. ఎమ్మెల్యేలు అన్న తర్వాత పనులు ఉంటాయని చేయించుకోవడానికి కొన్ని సార్లు కలవక తప్పదంటున్నారు. సీఎంను మల్లారెడ్డి, హరీష్ రావు కలవడంలో ఎలాంటి విశేషం ఉండదని బీఆర్ఎస్ వర్గాలు చెబుతున్నాయి.

# హిందీ ఏ భాషకూ పోటీ కాదు

చేసిందని ఆయన గుర్తు చేశారు. తెలుగు, తమిళం, పంజాబీ, అస్సామీ వంటి అన్ని భాషలకూ ప్రాచుర్యం కల్పించడమే దీని ముఖ్య ఉద్దేశమని ఆయన తెలిపారు. దక్షిణాది భాషలకు కేంద్ర ప్రభుత్వం వ్యతిరేకమని కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగైతే తాను గుజరాత్ నుండి, నిర్మలా సీతారామన్ తమిళనాడు నుండి ప్రభుత్వంలో మంత్రులుగా ఎలా వ్యవహరిస్తున్నామని ఆయన ప్రశ్నించారు. ఇంజినీరింగ్, మెడికల్ విద్యను తమిళంలో అందించాలని తమిళనాడు ప్రభుత్వాన్ని రెండేళ్లుగా కోరుతున్నామని, కానీ ఆ దిశగా అడుగులు పడటం లేదని ఆయన విమర్శించారు. తాము అధికారంలోకి వస్తే మెడికల్, ఇంజినీరింగ్ విద్యను తమిళంలో అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు.

# విద్యుత్ ఛార్జీల పెంపుపై క్లారిటీ

అంటూ వార్తలు వైరల్ అవుతున్నాయి. కాగా ఈ వార్తలపై టీజీఎస్పీడీసీఎల్ స్పందిస్తూ క్లారిటీ ఇచ్చింది. ఈ మేరకు టీజీఎస్పీడీసీఎల్%వా% సీఎండీ ముషారఫ్ ఫారూఖీ స్పందించారు. ఈ ఏడాది విద్యుత్ ఛార్జీల పెంపునకు ఎటువంటి ప్రతిపాదనలు చేయడం లేదని ముషారఫ్ క్లారిటీ ఇచ్చారు. ఈరోజు (మార్చి 21న) విద్యుత్ నియంత్రణ భవన్?లో ఈఆర్‌సీ ఛైర్మన్ అధ్యక్షతన జరిగిన విచారణ కార్యక్రమంలో ఈ విషయంపై ముషారఫ్ ఫారూఖీ స్పందించారు. టీజీపీఎస్సీడీసీఎల్ ఆదాయ ఆవశ్యకత, రిటైల్ సరఫరా ప్రతిపాదనలపై ఈ విచారణ జరగ్గా సీఎండీ, జేఎండీ శ్రీనివాస్ హాజయ్యారు. మరోవైపు విద్యుత్ ఛార్జీల పెంపుపై ఎటువంటి ప్రతిపాదనలు చేయడం లేదని గురువారం (మార్చి 20న) ఎన్పీడీసీఎల్ ప్రకటించిన సంగతి తెలిసిందే. కాగా శుక్రవారం టీజీఎస్పీడీసీఎల్ కూడా విద్యుత్ పెంపుపై క్లారిటీ ఇవ్వటంతో ఈ ఏడాది ఛార్జీల పెంపు లేనట్టేనని స్పష్టమవుతోంది. దీంతో సామాన్య ప్రజలు కాస్త ఊపిరిపీల్చుకోనున్నారు. అసలే ఎండా కాలం అందులోనూ రోజంతా ఫ్యాన్లు, కూలర్లు, ఏసీలు నడుస్తుంటే సాధారణంగానే విద్యుత్ ఛార్జీలు తడిసి మోపెడవుతుంటాయి. మరి ఇలాంటి సమయంలో విద్యుత్ ఛార్జీలు పెంచితే ఇంకేమైనా ఉందా..? బయట భానుడి భగభగలకంటే కరెంట్ బిల్లులే మండిపోతాయని సామాన్యులు బెంబేలెత్తిపోయారు. అయితే విద్యుత్ సంస్థలు క్లారిటీ ఇవ్వటంతో ఛార్జీల పెంపు లేనట్టేనని స్పష్టమైపోయింది. దీంతో సామాన్యులు కాస్త ఉపశమనం పొందినట్టయింది.

# తెలంగాణలో చల్లబడిన వాతావరణం

కురిసిన వర్షానికి మామిడికాయలు నేలరాలాయి. మెదక్ పట్టణంలోని జంబికుంట వీధిలో ఓ ఇంటిపై పిడుగు పడింది. దీంతో ఆ ఇంట్లోని సామాగ్రి ధ్వంసమైంది. ఆ సమయంలో ఇంట్లో మనుషులు ఎవరూ లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. సిద్దిపేట జిల్లాలో దుబ్బాక, మిర్దొడ్డి, తొగుట మండలాల్లో వర్షం పడింది.

**- మరో 24 గంటల్లో తెలంగాణలో వర్షాలు**

శుక్రవారంతోపాటు శనివారం కూడా తెలంగాణలోని చాలా ప్రాంతాల్లో వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. ఈ సమయంలో గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని పేర్కొంది. ఆదివారం కొన్ని జిల్లాల్లో వర్షాలతోపాటు ఈదురుగాలులు వీస్తాయిన తెలిపింది. ఈదురుగాలులు గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో వీచే అవకాశం ఉందని పేర్కొంది. ఇక, రాగల మూడు రోజులపాటు గరిష్ఠ ఉష్ణోగ్రతలు సామాన్యంగా ఉండటంతో పాటు క్రమంగా పెరిగే అవకాశాలున్నాయని వెల్లడించింది. మరోవైపు, ఏపీలో ఉపరితల ద్రోణి ప్రస్తుతం దక్షిణ ఛత్తీస్‌గఢ్ నుంచి దక్షిణ అంతర్గత కర్ణాటక వరకు విస్తరించి ఉందని అమరావతి వాతావరణ కేంద్రం తెలిపింది. తెలంగాణ, ఉత్తర కర్ణాటక మీదుగా సగటు సముద్ర మట్టానికి 1.5కిలోమీటర్ల ఎత్తులో విస్తరించిందని తెలిపింది. దీని ప్రభావంతో ఏపీలోని పలు ప్రాంతాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. రానున్న రెండు రోజుల్లో వర్షాలు కురుస్తాయని వెల్లడించింది. ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది.

# బీఆర్ఎస్ టార్గెట్ ఎవరు?

ఎమ్మెల్సీ ఎన్నికల్లో రెండు స్థానాలను బీజేపీ గెలుచుకోవడం ఇప్పుడు బీఆర్ఎస్ లో తీవ్ర చర్చకు దారి తీస్తోంది. ఎంపీ ఎన్నిల్లో, ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీకి బీఆర్ఎస్ సాయం చేసిందన్న చర్చ ఓ వైపు నడుస్తోంది. ఇది నిజమా కాదా అన్న అయోమయంలో గులాబీ క్యాడర్ ఉంది. ఒక వేళ అదే నిజం అయితే బీఆర్ఎస్ భవిష్యత్తు ఏంటి అన్న ప్రశ్నలను పార్టీలోని లీడర్లు వారితో పాటు క్యాడర్ సంధిస్తున్నారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ ను టార్గెట్ చేస్తూ ఏడాదిగా రాజకీయాలు చేస్తున్నాం, మరో వైపు బీజేపీ ప్రతీ ఎన్నికల్లో తన బలం పెంచుకుంటూ ముందుకు సాగుతోంది. అటు పార్లమెంట్ ఎన్నికల్లో ఒక్క సీటు బీఆర్ఎస్ గెల్చుకోలేకపోయింది. ఇక ఎమ్మెల్సీ ఎన్నికల్లో అసలు బరిలోకే దిగలేదు. ఇదే పరిస్థితి కొనసాగితే వచ్చే ఎన్నికల నాటికి బీజేపీ రెండో స్థానంలో ఉండి బీఆర్ఎస్ మూడో స్థానం కోసం పోటీ పడాల్సి వస్తుందన్న నిరాశలో పార్టీ నేతలు, శ్రేణులు ఉన్నాయి. అటు కేంద్రంలో ఉన్న బీజేపీ, ఇటు రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీల మధ్య బీఆర్ఎస్ నలిగిపోతున్నట్లు పార్టీ కార్యకర్తలు అభిప్రాయపడుతున్నారు.

**- మౌనం పాటిస్తున్న గులాబీ బాస్ :** గత ఏడాదిగా కాంగ్రెస్ పార్టీని టార్గెట్ చేస్తూ బీఆర్ఎస్ రాజకీయాలు చేస్తోంది. బీజేపీని మాత్రం చూసీ చూడనట్లు గులాబీ నేతలు వ్యవహరిస్తున్నారు. ఏడాది కాంగ్రెస్ పాలన తర్వాత ఆ పార్టీకి ప్రజల్లో వ్యతిరేకత పెరిగిందని గులాబీ నేతలు అభిప్రాయపడుతున్నారు. అయితే ఆ వ్యతిరేక పవనాలు బీఆర్ఎస్ వైపు కాకుండా బీజేపీకి లాభం చేకూరేలా ఉన్నాయన్న చర్చ సాగుతోంది. కాంగ్రెస్ వ్యతిరేకతను రాజకీయ లబ్ధిగా మార్చుకునే విషయంలో గులాబీ పార్టీ వెనకపడిందన్న అభిప్రాయం పార్టీ ముఖ్య నేతల వద్ద గులాబీ శ్రేణులు వ్యక్తం చేస్తున్నాయి. ఎమ్మెల్సీ ఎన్నికల్లో అభ్యర్థులను పెట్టకపోవడం పైన విమర్శలు గుప్పిస్తున్నాయి. అయితే కేసీఆర్ ముందుఈ విషయాలను ప్రస్తావించేందుకు ముఖ్య నేతలు ప్రస్తావించినా గులాబీ బాస్ మౌనం దాల్చినట్లు సమాచారం. ఇప్పటికైనా పార్టీ అధినేతగా క్యాడర్ కు బీజేపీ విషయంలో అనుసరించాల్సిన వ్యూహం బహిర్గతం చేయకపోతే రానున్న రోజుల్లో రాజకీయ ఇబ్బందులు తప్పవని ముఖ్యనేతలు సైతం అభిప్రాయపడుతున్నారు. బీజేపీని దూకుడుగా ఎదుర్కోకపోతే మూడో స్థానంలో నిలవాల్సిన పరిస్థితి కారు పార్టీకి ఏర్పడుతుందని చెబుతున్నారు. అయితే ఏప్రిల్ 27 పార్టీ సిల్వర్ జూబ్లీ వేడుకల సందర్భంగా వరంగల్ లో నిర్వహిస్తున్న భారీ బహిరంగ సభ ద్వారా అయినా పార్టీకి టార్గెట్ పార్టీ ఏంటి, మళ్లీ అధికారంలోకి రావాలంటే ఎలాంటి వ్యూహంతో సాగాలన్న స్పష్టత గులాబీ బాస్ ఇవ్వాలని కోరుతున్నారు. ఇలాగే బీజేపీ విషయంలో మౌనం పాటిస్తే జీహెచ్‌ఎంసీ ఎన్నికల్లో ఆపార్టీకి అడ్డుకట్ట వేయడం కష్టమని ఇది రాజకీయంగా పెద్ద దెబ్బ అవుతుందని, ఆ తర్వాత గులాబీ పార్టీ నుండి కమలం పార్టీకి నేతలు వలస వెళ్లే అవకాశం లేకపోలేదని విశ్లేషిస్తున్నారు.

# 165 లక్షల కోట్లకు చేరుకున్న అప్పులు

**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో అప్పులు ఒక ముఖ్యమైన అంశంగా ఉన్నాయి. రాష్ట్ర విభజన సమయంలో ఆంధ్రప్రదేశ్‌తో కలిపి ఉన్న అప్పుల్లో తెలంగాణ వాటా రూ. 1.52 లక్షల కోట్లుగా నిర్ణయించబడింది. అప్పటి నుంచి వివిధ ప్రభుత్వాలు అభివద్ధి పనులు, సంక్షేమ పథకాల కోసం అప్పులు తీసుకుంటూ వచ్చాయి. 2023?24 ఆర్థిక సంవత్సరం నాటికి తెలంగాణ రాష్ట్ర స్థూల ఉత్పత్తి సుమారు రూ. 15 లక్షల కోట్లుగా ఉందని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గణాంకాలు సూచిస్తున్నాయి. అయితే, అప్పుల స్థాయి గురించి ఖచ్చితమైన సమాచారం రాష్ట్ర బడ్జెట్ ప్రకటనలు, కాగ్(కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్) నివేదికల ద్వారా తెలుస్తుంది. 2025?26 బడ్జెట్‌లో తెలంగాణ మొత్తం వ్యయం రూ. 3,04,965 కోట్లుగా ప్రకటించబడింది. ఇందులో అప్పుల గురించి స్పష్టమైన ప్రకటన చేశారు.2026 మార్చి నాటికి తెలంగాణ అప్పులు రూ.5,04,814 కోట్లకు చేరుతుందని ప్రభుత్వం అంచనా వేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా గత 15 నెలల్లో రూ. 1.52 లక్షల కోట్ల అప్పు చేసింది.తెలంగాణ అప్పుల భారం ఒక వివాదాస్పద అంశంగా ఉంది. 2014లో విభజన సమయంలో రూ.1.52 లక్షల కోట్ల అప్పులతో ప్రారంభమైన రాష్ట్రం, 2025 మార్చి నాటికి రూ.5.04 లక్షల కోట్ల అప్పుల స్థాయికి చేరినట్లు చెబుతున్నారు. ఇందులో గత ప్రభుత్వం హయాంలో కాళేశ్వరం వంటి పెద్ద ప్రాజెక్టుల కోసం తీసుకున్న అప్పులు, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం గత 15 నెలల్లో రూ. 1.52 లక్షల కోట్లు అప్పుగా తీసుకున్నట్లు విమర్శలు ఉన్నాయి. అయితే, ఈ అప్పుల్లో ఎంత భాగం అభివద్ధికి, ఎంత సంక్షేమ పథకాలకు ఉపయోగపడిందనేది స్పష్టమైన లెక్కలు లేకుండా చర్చనీయాంశంగా ఉంది.ప్రతి నెలా రూ. 6,500 కోట్లు అప్పులు, జీతాల కోసం ఖర్చు చేయబడుతుందని, మిగిలిన రూ. 12,000 కోట్లు అభివృద్ధి మరియు ఇతర అవసరాలకు వినియోగించబడుతుందని అంచనా. అప్పులు ఎ ఈ?కలో 33?35% ఉండవచ్చని ఆర్థిక నిపుణులు అంచనా వేస్తున్నారు, ఇది ఆర్థిక శాస్త్రపరంగా ఆమోదయోగ్యమైన స్థాయిలో ఉన్నప్పటికీ, దీర్ఘకాలంలో ఆదాయ వనరులు పెంచకపోతే భారంగా మారవచ్చు.2025?26 బడ్జెట్‌లో తెలంగాణ మొత్తం వ్యయం రూ.3,04,965 కోట్లుగా ప్రకటించబడింది. ఇందులో ఆరు గ్యారంటీలు (సంక్షేమ పథకాలు), విద్య, వైద్యం, వ్యవసాయం, మరియు మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వబడింది. రాష్ట్రం తన ఆర్థిక వ్యవస్థను 2035 నాటికి రూ. 1 ట్రిలియన్ (సుమారు రూ. 83 లక్షల కోట్లు) స్థాయికి చేర్చాలనే లక్ష్యంతో పనిచేస్తోంది. దీనికి ఐటీ, పారిశ్రామిక వద్ధి, మరియు వ్యవసాయ ఆధునీకరణ కీలకం కానున్నాయి. అప్పుల భారం: అప్పులు పెరుగుతున్నప్పటికీ, వాటిని సమర్థవంతంగా ఉపయోగించి ఆదాయ వనరులను పెంచడం ఒక సవాలు.

సంక్షేమం మా టఅభివృద్ధి: సంక్షేమ పథకాలకు భారీగా ఖర్చు చేస్తూ, అభివృద్ధి పనులకు నిధుల కొరత ఏర్పడకుండా సమతుల్యం చేయడం అవసరం. ప్రాంతీయ అసమానతలు: హైదరాబాద్ కేంద్రీకృత ఆర్థిక వృద్ధి ఉన్నప్పటికీ, గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి మందగించడం ఒక సమస్య.

# కొల్లగొడుతున్న ప్రకృతి సంపద...

**ఆదిలాబాద్ :** ఆదిలాబాద్ జిల్లాలో అక్రమ మొరం తవ్వకాల దందా యథేచ్ఛగా కొనసాగుతోంది. మొరం వ్యాపారులు కొంమంది స్థానిక రాజకీయ నాయకుల అండదండలతో ప్రభుత్వ భూముల్లో అక్రమంగా మొరం తవ్వకాలు చేపడుతున్నారు. ఎలాంటి అనుమతులు లేక కొందరు, కొన్ని ప్రాంతాలకే అనుమతులు తీసుకొని పలు చోట్ల అక్రమంగా మొరం తవ్వేస్తున్నారు. అధికారుల నిఘా కరువవ్వడంతో వ్యాపారస్తులు విచ్చలవిడిగా తమ దందాను కొనసాగిస్తున్నారు.ప్రకృతి సంపదను కొల్లగొడుతున్న మొరం బాకాసుర్లు ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్న కోట్లు దండుకొంటున్నారు. ఎత్తయిన గుట్టలతో పాటు సమాంతరంగా ఉన్న గట్టి నేలలను ఇలా దేన్ని వదలకుండా ఇష్టానుసారంగా దందా కొనసాగిస్తున్నారు. జిల్లాలోని బోథ్, తలమడుగు, తాంసి, నేరడీగొండ, భీంపూర్ బేలా, జైనథ్, అదిలాబాద్ రూరల్ మండలంలోని పలు ప్రాంతాలు, ఇచ్చోడ, వంటి ఏరియాలలో అక్రమ దందా కొనసాగుతున్నాయి.

అక్రమంగ మొరం దందా చేస్తున్న వ్యాపారులు ప్రకృతి సంపదను కొల్లగొడుతున్నారు. చెట్లు పుట్టలే కాదు పెద్దపెద్ద గుట్టలను సైతం వదలడం లేదు. జిల్లా వ్యాప్తంగా ఎక్కడ చూసినా అక్రమంగా మొరం తవ్వేస్తూ నెల మట్టం చేసేస్తున్నారు. ముఖ్యంగా మారుమూల మండలాల్లో మొరం తవ్వకాలు కొనసాగుతున్నాయి. దర్జాగా మొరం తవ్వకాలు చేపడుతున్న మొరం భకాసురులు కోట్లకు పడగేత్తుతున్నారు. ఫలితంగా విలువైన గుట్టలు, ప్రకృతి సంపద కనుమరుగు అవుతున్నాయి. జిల్లా వ్యాప్తంగా అక్రమ మొరం తవ్వకలతో పలు ప్రాంతాల్లో గుంతలు ఏర్పడుతు న్నాయి. గ్రామ శివారుల్లోని ప్రభుత్వ భూముల్లో మొరం కోసం లోతుగా తవ్వేస్తుండడంతో పెద్దపెద్ద గుంతలు ఏర్పడుతు న్నాయి. దింతో ఈ గుంతల్లో వర్షపు నీరు నిండి ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇప్పటికి మొరం కోసం తవ్విన గుంతల్లో చిన్నారులు పడి మృతి చెందిన ఘటనలు చాలానే ఉన్నాయి.

వన్య ప్రాణులు సైతం గుంతలలో పడి ప్రాణాలను కోల్పోతున్నాయి. ఇటీవల ఆదిలాబాద్ రూరల్ మండలం యపల్ గూడలో గుంతలో పడి ఓ బాలుడు మృతి చెందారు. బంగారు గూడ సమిపంలో గుంతలో ప్రమాదవశాత్తు ఆటో బోల్తా పడటంతో ఓ మహిళ దుర్మరణం చెందింది. ఇలాంటి ఘటనలు పలు చోట్ల చోటుచేసుకున్నాయి.దజిల్లాలో కొనసాగుతున అక్రమ్న మొరం తవ్వకాలను కట్టడి చేయాల్సిన అధికారులు వ్యాపారస్తుల నుండి మామూళ్లు తీసుకుంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. దింతో ఎలాంటి భయం లేకుండా మొరం బాకాసురులు నెలల తరబడి జేసీబీ, క్రేన్ ల సహాయంతో రాత్రి పగలు అనే తేడా లేకుండా 24 గంటల పాటు మొరం ను తవ్వేస్తున్నారు.టిప్పర్ లలో తవ్విన మొరం ను తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. అక్రమ దందా ను కట్టడి చేయాల్సిన అధికారులు నామమాత్రంగా దాడులు చేస్తూ వ్యాపారస్థులకు సహకరిస్తున్నరనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అడిగేవారు ఎవరు లేరు కదా అని విచ్చల విడిగా తమ పని కానిచ్చేస్తు ప్రభుత్వ ఖజానా కు గండి కొడుతున్నారు. గత పది సంవత్సరాల కాలం నుంచి తవ్వకాలు ఇంకా ఎక్కువగానే జరుగుతుండడం గమనార్హం. ఈ దందాను అడ్డుకునే నాథుడే కరువయ్యాడు.రోజుకు వందల కొద్ది టిప్పర్లలో మొరం ను తరలిస్తూ ప్రకృతిని కొల్లగొడుతున్నారు. మొరం భకానురులు చేస్తున్న ఈ ఆక్రమ తవ్వకాలపై అడ్డూ అదుపు లేకుండా పోయింది. పల్లెల్లో శివారు ప్రాంతాలన్నీ మొరం అక్రమ తవ్వకాలతో చెరువులను తలపిస్తున్నాయి ప్రకృతి సంపదను దోచుకుంటున్న మొరం భకాసురులపై ఇకనైనా ప్రభుత్వం, అధికారులు దృష్టి సారించి కొరడా ఝులిపించాల్సిన అవసరం ఎంతైన ఉందని స్థానికులు పేర్కొంటున్నారు. లేకుంటే భవిష్యత్తులో పెద్ద పెద్ద మొరం గుంతలు ఏర్పడే అవకాశం ఉంది.

# మూడున్నర కోట్ల జనాభా...

**- నాలుగున్నర కోట్ల మొబైల్ ఫోన్లు**

**హైదరాబాద్ :** తెలంగాణలో జనాభా కంటే మొబైల్ ఫోన్ల సంఖ్య ఎక్కువగా ఉంది. ఇది ఆధునిక టెక్నాలజీ వినియోగం, రాష్ట్రంలోని కనెక్టివిటీ స్థాయిని సూచిస్తుంది. 2011 జనాభా లెక్కల ప్రకారం తెలంగాణ జనాభా సుమారు 3.50 కోట్లు (35 మిలియన్లు)గా ఉంది. అయితే, 2025 నాటికి ఈ సంఖ్య కొంత పెరిగి 3.77 కోట్లు లేదా అంతకంటే ఎక్కువగా ఉండవచ్చని అంచనా వేయవచ్చు, ఎందుకంటే రాష్ట్ర జనాభా దశాబ్ద వృద్ధి రేటు (2001?2011) 13.58%గా ఉంది. మొబైల్ ఫోన్ సంఖ్యల విషయానికొస్తే, టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా తాజా డేటా ప్రకారం, తెలంగాణలో యాక్టివ్ మొబైల్ కనెక్షన్ల సంఖ్య జనాభా కంటే ఎక్కువగా ఉంది. 2023 సెప్టెంబర్ నాటికి తెలంగాణలో 4.5 కోట్లకు పైగా మొబైల్ సబ్‌స్క్రిప్షన్లు ఉన్నట్లు నివేదికలు సూచిస్తున్నాయి.

ఇది జనాభా కంటే సుమారు 20?25% ఎక్కువ. బహుళ సిమ్ వినియోగం: చాలా మంది వ్యక్తులు ఒకటి కంటే ఎక్కువ సిమ్ కార్డులను ఉపయోగిస్తారు ఒకటి వ్యక్తిగత వినియోగం కోసం, మరొకటి వ్యాపారం లేదా ఇంటర్నెట్ కోసం. ఇది మొబైల్ కనెక్షన్ల సంఖ్యను పెంచుతుంది. ఇంటర్నెట్ వ్యాప్తి: తెలంగాణలో, ముఖ్యంగా హైదరాబాద్ వంటి నగరాల్లో, ఇంటర్నెట్ వినియోగం చాలా ఎక్కువ. దీని కోసం చాలా మంది డేటా సిమ్‌లను అదనంగా కొనుగోలు చేస్తారు. వ్యాపార కనెక్షన్లు: ఐటీ హబ్‌గా ఉన్న హైదరాబాద్‌లో వ్యాపార సంస్థలు, కంపెనీలు ఉద్యోగుల కోసం బహుళ కనెక్షన్లను నిర్వహిస్తాయి. పిల్లలు, వృద్ధులు: జనాభాలో కొంత శాతం (పిల్లలు, వృద్ధులు) ఫోన్‌లను ఉపయోగించకపోయినా, కనెక్షన్ల సంఖ్య వారిని కూడా మించిపోతుంది. 5 కోట్లకు చేరే అవకాశం.. ఈ ట్రెండ్ కొనసాగితే, తెలంగాణలో మొబైల్ కనెక్షన్ల సంఖ్య 5 కోట్లకు చేరవచ్చు,

అదే సమయంలో జనాభా 4 కోట్ల లోపే ఉండవచ్చు. ఇది జనాభా కంటే ఫోన్ సంఖ్యలు ఎక్కువగా ఉన్నాయనే వాస్తవాన్ని బలపరుస్తుంది. ఈ ధోరణి భారతదేశంలోని ఇతర రాష్ట్రాల్లో కూడా కనిపిస్తుంది, కానీ తెలంగాణలో ఐటీ రంగం మరియు అధిక అక్షరాస్యత (66.46% ? 2011, ఇప్పుడు మరింత పెరిగి ఉండవచ్చు) దీనిని మరింత ప్రోత్సహిస్తున్నాయి.

# ఖమ్మంలో రైతు సంఘాల ఆందోళన

**ఖమ్మం** పంజాబ్ బోర్డర్ వద్ద రైతు సంఘం నాయకుల ను అరెస్టు చేయటన్నీ ఖండిస్తూ ఖమ్మంలో సిపిఐ అనుబంధ రైతు సంఘం ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. ఖమ్మం కొత్త బస్టాండ్ ఎదుట కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. కేంద్రాన్ని వ్యతిరేకంగా నినాదాలు చేశారు. రైతు సమస్యలపై పోరాడుతున్న రైతు సంఘం నాయకులు జగత్ సింగ్ దల్లేవాలను అరెస్ట్ చేయడం సరికాదన్నారు. కేంద్రం రైతు సమస్యలను పరిష్కరించి, పంటలకు మద్దతు ధరను చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు

# రసమయికి వ్యతిరేకంగా కాంగ్రెస్ నిరసన

**కరీంనగర్** అల్గునూరులో మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ వ్యాఖ్యలకు నిరసనగా కాంగ్రెస్ ఆందోళనకు దిగింది. పార్టీ నేతలు అంబేద్కర్ చౌరస్తాలో బైఠాయించి ధర్నా చేసారు. రసమయి దిష్టిబొమ్మ శవయాత్ర చేసేందుకు ప్రయత్నం చేసారు. పోలీసులు వారిని అడ్డుకున్నారు. పలువురు కాంగ్రెస్ నాయకులను అరెస్టు చేసారు.
ఎమ్మెల్యే కవ్వంపల్లిని విమర్శిస్తే ఖబర్దార్ అని కాంగ్రెస్ నాయకులు హెచ్చరించారు.

## జగిత్యాల ఆర్డీవో ఆఫీస్‌లో

# ఐటీ ఆఫీసర్ల తనిఖీలు

- రైల్వే లైన్ కోసం తీసుకున్న భూముల వివరాలకు సంబంధించి రికార్డుల పరిశీలన
- పరిహారం డబ్బులు పక్కదారి పట్టాయనే అనుమానం తో కొనసాగుతున్న తనిఖీలు...

**జగిత్యాల** జగిత్యాల ఆర్డీవో ఆఫీస్ లో ఆదాయపు పన్నుల ఆఫీసర్లు గురువారం మధ్యాహ్నం నుంచి తనిఖీలు నిర్వహిస్తున్నారు. రైల్వే లైన్ లో భూములు కోల్పోయిన రైతుల వివరాలు వారికి వచ్చిన పరిహారం డబ్బులకు సంబంధించిన రికార్డులను ఆఫీసర్లు పరిశీలిస్తున్నారు. జగిత్యాల రెవెన్యూ డివిజన్ పరిధిలో దక్షిణ మధ్య రైల్వే లైన్ నిర్మాణం కోసం ప్రభుత్వం భూములను సేకరించింది. అయితే ఒక్కో ఎకరానికి లక్ష రూపాయలు ఇస్తామని పేర్కొనడం తో రైతులు ఆ డబ్బులు మాకు సరిపోవని, మీ డబ్బులు మాకొద్దంటూ బాధిత రైతులంతా సుప్రీం కోర్టును ఆశ్రయించారు. దాంతో సుప్రీం కోర్టు రైతుల పక్షాన నిలిచి ఒక్కో ఎకరానికి రూ. పది లక్షల పరిహారం ఇవ్వాలని అప్పట్లో తీర్పు ఇచ్చింది. పరిహారం అందించడంలో ఆలస్యమైనందున ఆ డబ్బులను వడ్డీతో సహా చెల్లించాలని పేర్కొంది. ఈ నేపథ్యంలో భూములు కొల్పోయిన రైతుల పేరిట సుమారు రూ. 3 కోట్ల మేర వడ్డీ డబ్బులు వచ్చాయి. అయితే పాన్ కార్డు ఉన్న రైతులకు రూ. 2 కోట్ల లో 10 శాతం ఆదాయ పన్ను పోను మిగితా డబ్బులు చెల్లింపులు జరిగాయి. మిగతా కోటి రూపాయలకు సంబంధించి రైతులకు పాన్ కార్డులు లేకపోవడం తో 20 శాతం ఆదాయ పన్ను చెల్లింపులు జరిగాయి. అయితే 20 శాతం ఆదాయ పన్ను చెల్లించిన రైతులకు సంబంధించిన ఆదాయ పన్ను తిరిగి రాబట్టేందుకు జగిత్యాల కు చెందిన టాక్స్ కన్సల్టెంట్ తన చేతి వాటం ప్రదర్శించాడు. ఇతరుల పాన్ కార్డులతో క్లెయిమ్ చేసి ఆ డబ్బులు కాజేసినట్లు తెలుస్తోంది. ఈ విషయాన్ని గుర్తించిన ఆదాయపు పన్ను డిపార్ట్మెంట్ ఆఫీసర్లు గురువారం ఆర్డీవో ఆఫీస్ చేరుకుని రైల్వే లైన్ లో భూములు కోల్పోయిన రైతులకు సంబంధించిన రికార్డులు పరిశీలిస్తున్నారు. కాగా చేతివాటం ప్రదర్శించిన టాక్స్ కన్సల్టెంట్ తో పాటు మరో ఇద్దరిని అదుపులోకి తీసుకుని ఎంక్వైరీ చేస్తున్నట్లు సమాచారం.

## ఉపాధిలో పది వారాల పెండింగ్ బిల్లులకు

# నిరసనగా కూలీల బిక్షాటన

- ఉపాధి పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి.....
- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బి వీర శేఖర్



**దేవనకొండ** ఎర్రటి ఎండలో కష్టం చేసిన పనికి కూలీలు ఇవ్వడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని పది వారాల పెండింగ్లో ఉన్న ఉపాధి వేతనాలు వెంటనే చెల్లించాలని వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం నాడు కూలీలు భిక్షాటన చేసి నిరసన వ్యక్తం చేశారు స్థానిక అంబేద్కర్ విగ్రహం నుండి భిక్షాటన ఎంపీడీవో కార్యాలయం వరకు నిర్వహించారు వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి మహబూబ్ భాష అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బి వీరశేఖర్ ,సిఐటియు మండల కార్యదర్శి అశోక్ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బజారి, పరమేష్ లు మాట్లాడుతూ పది వారాలుగా చేసిన పనికి కష్టానికి వేతనాలు ఇవ్వకుంటే ఎలా బతకాలని ఎలా కుటుంబాలని బ్రతికించుకోవాలని వారు పేర్కొన్నారు.. పది వారాలంటే దాదాపుగా రెండున్నర నెలల నుండి మూడు నెలలని ఇంతకాలం చేసిన పనికి కూలీలు ఇవ్వకుంటే ఎలా ఎలా అని వారు ప్రశ్నించారు ఉపాధి హామీ పట్ల పేదల పట్ల ప్రభుత్వాలు దుర్మార్గంగా వ్యవహరిస్తున్నాయని ఒకవైపు వలసలు వెళ్ళొద్దని బూటకపు ప్రచారం నిర్వహిస్తూ మరోవైపు ఉపాధి హామీ పనులు ఉద్దేశపూర్వకంగా నిర్వీర్యం చేసే కుట్ర జరుగుతుందని వారు ఆరోపించారు గతంలో లక్ష కోట్లకు పైగా ఉన్న బడ్జెట్ ప్రస్తుతం 80 వేల కోట్లకు వచ్చిందని అనేక షరతులు, కోతలతో రాజకీయల నేపథ్యంలో గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసే కుట్ర జరుగుతుందని వారు ఆరోపించారు వ్యవసాయక దేశమైన భారతదేశంలో కేవలం నాలుగు నెలలు మాత్రమే వ్యవసాయ పనులు ఉంటాయని తర్వాత గ్రామీణ ప్రాంతాల ప్రజలు సుదూర ప్రాంతాలకు వలస వెళుతుంటారని వలసలు వెళ్లకుండా గ్రామీణ ప్రాంతాల అవసరాల కోసం పనులు కల్పించే ఉద్దేశంతో పెట్టిన ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసే కుట్ర ను ప్రభుత్వం విరమించుకోవాలని వారు డిమాండ్ చేశారు

గతంలో వేసవి అలవెన్సు తాగునీరు, రవాణా అలవెన్స్ ఇచ్చేవారని టెంట్ల సౌకర్యం కల్పించే వారిని అన్ని మౌలిక వసతులను ప్రభుత్వాలు దుర్మార్గంగా తొలగించాలని వారు పేర్కొన్నారు ప్రభుత్వం మేము పేదలవైపు అని నిరూపించుకోవాలంటే పెండింగ్ బిల్లు చెల్లించాలని 150 రోజుల పని 600 రూపాయల వేతనం పని ప్రదేశాల్లో మౌలిక సదుపాయాలు భూమిలేని కూలీలకు భూమి ఇంటి వసతి కల్పించాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు రాముడు, వీరేంద్ర, డివైఎఫ్ఐ మండల కార్యదర్శి శ్రీనివాసులు వ్యవసాయ కార్మిక సంఘం మరియు ప్రజాసంఘాల నాయకులు సుధాకర్ రవీంద్ర రామాంజనేయులు మహేష్ రంగడు తదితరులు పాల్గొన్నారు

## సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేసిన

# వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి



**వనపర్తి** నిన్నటి రోజున ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి చేతుల మీదుగా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో 4 వ వార్డ్ కు చెందిన బి సత్తన్న కు 60,000 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేయడం జరిగింది.పాల్గొన్న నాయకులు వనపర్తి నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్ మాజీ మున్సిపల్ చైర్మన్ పుట్టపాక మహేష్ వార్డు నాయకులు ఓబీసీ పట్టణ అధ్యక్షులు బొంబాయి మన్నెంకొండ పాల్గొన్నారు.

## పదవ తరగతి కేంద్రాలను పరిశీలించిన

# పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ



**సిద్దిపేట** పదవ తరగతి పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు పరీక్షా కేంద్రాల వద్ద 163 బి ఎన్ ఎస్ ఎస్, 2023 అమలు, సిద్దిపేట పట్టణంలో ఉన్న పదవ తరగతి వార్షిక పరీక్ష కేంద్రాలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఎస్ ఆర్ కే టెక్నో స్కూల్ తదితర పరీక్ష కేంద్రాలను పరిశీలించి పరీక్షలు జరుగుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. బందోబస్తు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులకు సిబ్బందికి పటిష్టమైన బందోబస్తు గురించి తగు సూచనలు సలహాలు చేశారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ. పదవ తరగతి వార్షిక పరీక్షల సందర్భంగా జిల్లా వ్యాప్తంగా 79 పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పరీక్షలు జరిగే సమయంలో సిబ్బంది అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పరీక్షా కేంద్రాలకు పేపరు వచ్చేటప్పుడు తీసుకొని వెళ్లేటప్పుడు తప్పకుండా ఎస్కార్ట్ ఉండాలని సూచించారు. పరీక్షలు జరిగే సమయంలో అధికారులు పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్, టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్, పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# కేసీఆర్ క్యాంపు కార్యాలయానికి టులెట్ బోర్డు

**గజ్వేల్** మాజీ సీఎం కేసీఆర్‌కు తన సొంత నియోజకవర్గం గజ్వేల్‌లో బీజేపీ కాంగ్రెస్ శ్రేణులు షాకిచ్చాయి. గజ్వేల్.లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి బీజేపీ నాయకులు టులెట్ బోర్డు పెట్టారు..గజ్వేల్ ఎమ్మెల్యే అయిన మాజీ సీఎం కేసీఆర్ నియోజకవర్గానికి రాకపోవడంపై వాంటెడ్ ఎమ్మెల్యే అంటూ నిరసన వ్యక్తం చేశారు. ఎన్నికల్లో గెలిచి 15 నెలలైనా కేసీఆర్ ఒక్కసారి కూడా గజ్వేల్ వైపు చూడలేదని బీజేపీ శ్రేణులు ఈ సందర్భంగా అన్నారు. ప్రజలకు వద్దకు రాని కేసీఆర్ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు..మరోపక్క గజ్వేల్ ఎమ్మెల్యే కేసీఆర్ కనబడటం లేదంటూ గజ్వేల్, గౌరారం పోలీసుస్టేషన్లలో యూత్ కాంగ్రెస్ నేతలు వేర్వేరుగా ఫిర్యాదులు చేశారు. కాగా,బీజేపీ నేతల నిరసనపై గజ్వేల్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జి వంటేరు ప్రతాప్ రెడ్డి ఫైరయ్యారు..అల్లరిమూకలు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం తాళాలు పగలుగొట్టి కేసీఆర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశాయంటూ గజ్వేల్ పోలీస్ స్టేషన్‌లో బీజేపీ నాయకులపై ఫిర్యాదు చేశారు.

## ఫ్రెండ్స్ సేవా సంఘం ఆధ్వర్యంలో

# చలివేంద్రం ప్రారంభం



**బద్వేలు** బద్వేలు జిల్లా పరిషత్ బాలుర ఉన్నతశాల ముందు బాగాన చల్లని మంచినీరు, మజ్జిగ, సంగటి వితరణ కార్యక్రమాన్ని ఆ పాఠశాల పూర్వ విద్యార్థులు 1983-84 10వ తరగతి బ్యాచ్ ఆధ్వర్యంలో సేవలు చేయుటకు చలివేంద్రాన్ని ప్రారంభించారు .ఈ కార్యక్రమానికి హాజరైన ముఖ్య అతిథులు బద్వేల్ మున్సిపల్ కమిషనర్ వాకమల్ల వెంకట నరసింహారెడ్డి, బద్వేల్ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం నాగభూషణం బద్వేల్ టౌన్ ఇన్స్పెక్టర్ ఎం రాజగోపాల్ జడ్పీ హైస్కూల్ బాలుర ప్రధానోపాధ్యాయులు వెంకటసుబ్బారెడ్డి ఫ్రెండ్స్ సేవా సంఘం అధ్యక్షుడు లాయం యోగయ్య ప్రధాన కార్యదర్శి గంగసాని సాంబశివారెడ్డి, బయనపల్లె మహాలక్ష్మి టెంపుల్ నిర్మాణకర్త ఆకాంక్ష సేవా సంస్థ అధ్యక్షులు ఎర్రు మల్లికార్జున్ రెడ్డి,ఫ్రెండ్స్ సేవా సంఘం కోశాధికారి సాధన శ్రీనివాసులు, పఠాన్ ఆయుబ్ ఖాన్, షేక్ అబ్దుల్ సత్తార్ ,ఊరుబిండి జయరామిరెడ్డి, అంబవరం జయరామిరెడ్డి, బింగిమల్ల సుబ్రహ్మణ్యం, కొలవలి శ్రీనివాసరావు పి. ఆదినారాయణ, వూట్ల రామమోహన్, అల్తాఫ్ హుస్సేన్, మానం నరసింహులు, కాళహస్తి రమణారెడ్డి ,పిల్లి భాస్కర్, వేల్పుల నరసింహులు, బండి మునీంద్ర, నడిగడ్డ మురళి, మోడెం బాలయ్య, ఓలేటి శంకరయ్య, టంగుటూరు సుబ్బారావు, పత్తి కృష్ణయ్య మల్లెముల సుబ్బారావు, కే రమేష్, పాల్గొని కార్యక్రమంలో తమ వంతు సేవలు అందించారు .

## విద్యార్థులు క్రమశిక్షణతో

# మెలగాలి.. బండారి

- విద్యార్థులకు పలక..పెన్ను, పెన్సిల్ పంపిణీ
- నారా దేవాన్ష్ కు జన్మదిన శుభాకాంక్షలు



**నందికొట్కూరు** : గ్రామీణ ప్రాంతాల్లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థినీ ,విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలని నందికొట్కూరు నందమూరి బాలకృష్ణ సేవా సమితి అధ్యక్షులు బండారు శ్రీను అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని నెహ్రూనగర్ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల (పడమర )లో 40 మంది విద్యార్థిని, విద్యార్థులకు నియోజకవర్గ టీడీపీ నాయకురాలు మండ్రా ఉమా దేవి, టీడీపీ నాయకులు బండి జయరాజు సహాయ సహకారాలతో, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తనయుడు నారా దేవాన్ష్ పుట్టినరోజు సందర్భంగా నందమూరి బాలకృష్ణ సేవా సమితి అధ్యక్షులు బండారు శ్రీను, టీడీపీ నాయకులు లోకానంద రెడ్డి ఆధ్వర్యంలో పలకలు, పెన్నులు, పెన్సిల్ లు,పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లలు చక్కటి క్రమశిక్షణ తో మెలగాలని ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలు విని బాగా చదువుకోని పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. పాఠశాల ఉపాధ్యాయురాలు జెరిన ఉసెన్, విద్యార్థులకు సేవా చేసిన నందమూరి బాలకృష్ణ ఫ్యాన్స్ ను అభినందించారు, ఈ కార్యక్రమం లో బాలకృష్ణ ఫ్యాన్స్ అధ్యక్షులు మాసూం భాష, ప్రభాకర్,అర్లపాడు బాషా, మద్దిలేటి, తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీ పాలెంలో నేత్రపర్వంగా

# రంగనాయకుల అలంకారం



**బద్వేలు** బద్వేల్ మండలంలోని లక్ష్మీ పాలెం గ్రామంలో వెలసిన శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా చివరి రోజు శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారికి రంగనాయకులు అలంకారం పూలంగి సేవ కార్యక్రమం నిర్వహించారు స్వామివారిని దర్శించుకోవడానికి బద్వేలు చుట్టుపక్కల ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయానికి విచ్చేసి స్వామివారిని దర్శించుకున్నారు అనంతరం ఆలయ కమిటీ వారు భక్తులకు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ చాటకొండ సత్య సంజీవ కుమార్ ఆలయ కమిటీ సభ్యులు దేవాదాయ శాఖ సిబ్బంది పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు

# వల్లభనేని వంశీ బెయిల్ పిటిషన్

- విచారణ వాయిదా

**విజయవాడ** మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ బెయిల్ పిటిషన్ పై విచారణ వాయిదా పడింది. సత్యవర్ధన్ కిడ్నాప్ కేసులో వల్లభనేని వంశీ దాఖలు చేసిన బెయిల్ పిటిషన్ విచారణను ఎస్సీ, ఎస్టీ కేసుల స్పెషల్ కోర్టు ఈనెల 26కి వాయిదా వేసింది. దర్యాప్తు అధికారిని కోర్టులో హాజరు కావాలని ఆదేశించింది. మరోవైపు గన్నవరం టీడీపీ ఆఫీసుపై దాడి కేసులో ఆయనను విజయవాడ సీఐడీ కోర్టు మూడు రోజుల సీఐడీ కస్టడీకి ఇస్తూ ఇప్పటికే ఆదేశాలు జారీ చేసింది.
48మంత్రి ఫరూక్ సతీమణి మృతికి సీఎం చంద్రబాబు సంతాపం
అమరావతి, మార్చి 21
రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ సతీమణి షైనాబ్ మృతికి సీఎం చంద్రబాబు నాయుడు సంతాపం తెలిపారు. షైనాబ్ మృతితో విషాదంలో ఉన్న ఫరూక్ కుటుంబానికి ముఖ్యమంత్రి సానుభూతిని తెలిపారు. ఫరూక్ కుటుంబానికి అల్లా మనోధైర్యాన్ని అందించాలని ప్రార్థించారు.

# పది రోజుల్లో పన్ను చెల్లించండి

- అభివృద్ధి కి సహకరిచండి

**మిర్యాలగూడ** మిర్యాలగూడలో సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ మీడియాతో మాట్లాడారు. లాస్ట్ ఇయర్ 9 కోట్లు ప్రాపర్టీ టాక్స్ వసూలు చేశాం. ఈ సంవత్సరం 10 కోట్లు ప్రాపర్టీ టాక్స్ వసూలు చేయటం మా లక్ష్యం. అవి వసూలు చెయ్యకపోతే సెంట్రల్ నుండి వొచ్చే15 ఫైనాన్స్ కమిషన్ ఫండ్స్ బ్లాక్ అవుతాయి. ఇప్పటివరకు 7 కోట్లు కలెక్షన్ అయ్యాయి ...ఇంకా 3కోట్లు రావాలి. పట్టణం లో నూతన అభివృద్ధి పనులు జరగాలి అంటే ట్యాక్స్ ద్వారా జరుగుతుంది.ఎవరైతే ప్రాపర్టీ ట్యాక్స్ కట్టరో వాళ్లకు .... సీరియస్ గా యాక్షన్ తీసుకుంటాము. టాప్ 100 టాక్స్ పే చెయ్యని వారిని రెడ్ నోటీసు ద్వారా గుర్తించాం. దయచేసి ఇప్పటివరకు టాక్స్ కట్టని వారు రానున్న 10 రోజుల్లో టాక్స్ పే చేసి నియెజకవర్గ అభివృద్ధికి సహకరించాలని అన్నారు.

# మొదటి రోజు పది పరీక్షలు ప్రశాంతం

- తొలి రోజు 99.87% మంది విద్యార్థులు హాజరు



**పెద్దపల్లి ప్రతినిధి:** జిల్లాలో పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయని అదనపు కలెక్టర్ దాసరి వేణు తెలిపారు.శుక్రవారం అదనపు కలెక్టర్ రామగిరి మండలంలోని వాణి హై స్కూల్ పదవ తరగతి పరీక్ష సెంటర్ ను పరిశీలించారు. ఈ సందర్భం గా అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ జిల్లాలో 10వ తరగతి పరీక్షలకు 7 వేల 388 మంది విద్యార్థులు హాజరు కానుండగా 41 పరీక్ష కేంద్రాలను సిద్ధం చేశామని తెలిపారు.మొదటి రోజు పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని, ఎక్కడ ఎలాంటి మాల్ ప్రాక్టీస్ కేసులు బుక్ కాలేదని అన్నారు. జిల్లాలో మొదటి రోజు తెలుగు పేపర్ పరీక్ష జరిగిందని, 3 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు 15 సెంటర్లను,అసిస్టెంట్ కమిషన ర్ పరీక్షల విభాగం 3 సెంటర్ల ను, జిల్లా విద్యాశాఖ అధికారి 6 పరీక్షా కేంద్రాలను సందర్శించారని తెలిపారు. మొదటిరోజు పరీక్షకు 7388 మంది విద్యార్థులు హాజరు కావల్సి ఉండగా 7379 మంది విద్యార్థులు హాజరయ్యారని, మొత్తం 99.87% హాజరు శాతం ఉందని అన్నారు.ఈ పర్యటనలో అదనపు కలెక్టర్ వెంట సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు. అలాగే పెద్దపల్లి డిసిపీ కరుణాకర్,ఏసీపీ కృష్ణతో కలిసి పెద్దపల్లిలోని పలు సెంటర్లను పరిశీలించారు. పోలీసులకు పలు సూచనలు చేశారు.

## వరికోత మిషన్‌లో

# డ్రైవర్ చెయ్యి పడి నుజ్జునుజ్జు

**నెల్లూరు** నెల్లూరు జిల్లా కావలి మండలం కొత్తపల్లిలో గురువారం రాత్రి ప్రమాదం జరిగింది. కావలి మండలం రాజువారి చింతలపాలెంలోని పడమటి పాలెం చెందిన డ్రైవర్ వెంకటేశ్వర్లు వరి కోత మిషన్ వద్ద పనిచేస్తున్నాడు. ఈ క్రమంలో ప్రమాదవశాత్తు కట్టర్ మిషన్ లో డ్రైవర్ చెయ్యి ఇరుక్కుపోయింది. దీంతో అతి కష్టం మీద డ్రైవర్ వెంకటేశ్వర్లు చెయ్యిని బయటికి తీశారు. అయితే ఈ ప్రమాదంలో డ్రైవర్ చెయ్యి పూర్తిగా నుజ్జు నుజ్జు అయి విరిగిపోయింది. హుటా హుటిన అతన్ని నెల్లూరులోని ఓ ప్రైవేట్ హాస్పిటల్ కి తరలించి చికిత్స అందిస్తున్నారు.

## జర్నలిస్టులకు ఉచితంగా
# ఇండ్ల స్థలాలు కేటాయించాలి

**ఆదివాసి ఐకాస రాష్ట్ర కన్వీనర్ వాసం రామకృష్ణ దొర**



కొత్తగూడెం (ప్రశ్న న్యూస్) గత రెండు రోజుల నుండి గంగాబిషన్ బస్తీలో జర్నలిస్టులకు గతంలో కేటాయించిన 10 ఎకరాల ప్రభుత్వభూమి వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న జర్నలిస్ట్ ల దీక్షా శిబిరాన్ని సందర్శించిన ఆదివాసి ఐకాస రాష్ట్ర కన్వీనర్ వాసం రామకృష్ణ దొర జర్నలిస్టులకు సంఘీభావం వ్యక్తం చేసి మద్దతు తెలిపారు. 2.50 కోట్లు వెచ్చించి భూములు తీసుకోవాలన్న నిబంధనను వ్యతిరేకిస్తున్నామని, కాంగ్రెస్ ప్రభుత్వం జర్నలిస్టులకు ఉచితంగా పంపిణీ హామీని నిలబెట్టుకోవాలని లేని పక్షంలో ఆదివాసి ఐకాస నుండి జర్నలిస్టుల తరపున పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ సీనియర్ జర్నలిస్టులు జిల్లా నాయకులు తాటి పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## సమీకృత పంట కుంటల
# ప్రాధాన్యాన్ని చాటిచెప్పండి

**వర్షాకాలం నాటికి కుంటలు ఏర్పాటు చేసుకునేలా రైతులను ప్రోత్సహించండి. జిల్లా కలెక్టర్**



విజయవాడ( ప్రశ్న న్యూస్)మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా పొలాల్లో సమీకృత నీటికుంటలు ఏర్పాటు చేసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలపై రైతులకు పెద్దఎత్తున అవగాహన కల్పించాలని, వర్షాకాలం నాటికి కుంటలు ఏర్పాటుచేసుకునేలా ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ డా.లక్ష్మీశ జిల్లా నీటి యాజమాన్య సంస్థ అధికారులను ఆదేశించారు.శుక్రవారం ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఉపాధి హామీ పథకం అమలుపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వర్చువల్‌గా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కలెక్టరేట్ నుంచి కలెక్టర్ లక్ష్మీశ అధికారులతో కలిసి హాజరయ్యారు. అత్యంత పారదర్శకంగా, జవాబుదారీతనంతో లక్ష్యాలకు అనుగుణంగా ఉపాధి హామీ పథకాన్ని విజయవంతంగా అమలుచేసేందుకు క్షేత్రస్థాయిలో తీసుకోవాల్సిన చర్యలపై ఉప ముఖ్యమంత్రివ దిశానిర్దేశం చేశారు. వేసవిలో ఉపాధి హామీ వేతనదారులకు తాగునీరు, నీడ, ఇబ్బందిలేని పనివేళలు సహా కల్పించాల్సిన ఇతర సౌకర్యాలపై సూచనలు చేశారు. రోజువారీ సగటు వేతనం రూ. 300 వచ్చేలా చూడటంతో పాటు ఉపాధి హామీ పథకం అనుసంధానంతో చేపడుతున్న సమీకృత పంట కుంటలు, వివిధ పనులపైనా ఉప ముఖ్యమంత్రి పవన్ మార్గనిర్దేశం చేశారు. అనంతరం కలెక్టర్ లక్ష్మీశ జిల్లా నీటి యాజమాన్య సంస్థ, పంచాయతీరాజ్ అధికారులతో మాట్లాడుతూ వర్షపు నీటిని నిల్వ చేసుకునేందుకు నీటికుంటలు ఏర్పాటు చేసుకోవడం వల్ల పంటకు కావాల్సిన నీటికి ఇబ్బందిలేకుండా ఉండటంతో పాటు నేల కోతకు గురికాకుండా, పోషకాల క్రమక్షయం జరక్కుండా అడ్డుకునేందుకు, భూగర్భ జలాలు పెరిగేందుకు దోహదం చేస్తాయన్నారు. పంట కుంటల్లో చేపలు పెంచుతూ, కుంట గట్లపై కూరగాయలు పెంపకం చేపట్టి అదనపు ఆదాయం కూడా పొందొచ్చని.. ఈ సమీకృత పంట కుంటల లాభాలను రైతులకు వివరించాలన్నారు. జిల్లాలో 289 గ్రామ పంచాయతీల పరిధిలో 2,713 కుంటలు మంజూరయ్యాయని. స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించుకొని యుద్ధప్రాతిపదికన పనులు ప్రారంభించి, పూర్తయ్యేలా చూడాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు.ఈ సమావేశంలో డ్వామా పీడీ ఎ.రాము, డీపీవో పి.లావణ్య కుమారి తదితరులు పాల్గొన్నారు.

## యూనియన్ ప్రతీ సభ్యునికీ
# ప్రెస్ క్లబ్ అండగా ఉంటుంది

- టియుడబ్ల్యుజె హెచ్-143 యూనియన్
  వేములవాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు : మహమ్మద్ రఫీక్
- జర్నలిస్టు బండి హరీష్ కు మాతృమూర్తి వియోగం
- ప్రెస్ క్లబ్ పక్షాన రూ.5 వేలు ఆర్థికసాయం అందజేత



వేములవాడ,(ప్రశ్న న్యూస్) వేములవాడ పట్టణంలోని టీయూడబ్ల్యూజే హెచ్-(143 )యూనియన్ వేములవాడ ప్రెస్ క్లబ్ సభ్యుడు బండి హరీష్ మాతృమూర్తి ఇటీవల మృతి చెందిన నేపథ్యంలో శుక్రవారం వారి కుటుంబాన్ని టియుడబ్ల్యూజే హెచ్ -143 యూనియన్,వేములవాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మహమ్మద్ రఫీక్ ఆధ్వర్యంలో యూనియన్ సభ్యులు పరామర్శించి, ప్రగాఢ సంతాపాన్ని తెలియజేసి, ప్రెస్ క్లబ్ పక్షాన రూ.5 వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మహమ్మద్ రఫీక్ మాట్లాడుతూ యూనియన్ సభ్యుడు హరీష్ మాతృమూర్తి మృతి చెందడం చాలా బాధాకరమని,యూనియన్ ప్రతీ జర్నలిస్టుకు ప్రెస్ క్లబ్ అండగా ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో యూనియన్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు లాయక్ పాషా, వేములవాడ ప్రెస్ క్లబ్ వర్కింగ్ ప్రెసిడెంట్ కొలిపాక నర్సయ్య, ఉపాధ్యక్షులు సయ్యద్ అలీ, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఒరగంటి విష్ణు, ప్రచార కార్యదర్శి దెబ్బేటి ప్రవీణ్, జర్నలిస్టులు సోహైల్, రియాజ్ శ్యామ్, తదితర ప్రెస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# యువత అభివృద్ధి ఉద్యమం ఎన్ సి సి

కర్నూల్ ( ప్రశ్న న్యూస్)కల్నల్ జోబీ ఫిలిప్స్ 9వ బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ కర్నూల్ స్థానిక రామకృష్ణ అటానమస్ డిగ్రీ కళాశాలలో 9వ బెటాలియన్ కర్నూలు గర్ల్స్ కమాండింగ్ ఆఫీసర్ జోబీ ఫిలిప్ కళాశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సదస్సుకు కళాశాల చైర్మన్ ప్రొఫెసర్ రామకృష్ణారెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా తొమ్మిదవ బెటాలియన్ కర్నూలు కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ జోబి ఫిలిప్ మాట్లాడుతూ ఎన్సిసి బాయ్స్ గర్ల్స్ ఎన్సిసిలో ఎన్నో అంశాలను నేర్చుకోవచ్చునని అన్నారు. ఎన్సిసి క్రమశిక్షణను నాయకత్వ లక్షణాలను కష్టపడే మనస్తత్వాన్ని శారీరక మానసిక దృఢత్వాన్ని కలిగిస్తుందని ఏకాగ్రతను పెంపొందిస్తుంది అని అన్నారు.కర్తవ్యం ఐక్యత జ్ఞానం సాహస కృత్యాలు సమర్థ నాయకులను తయారు చేస్తుందని నైతిక విలువలను పెంపొందిస్తుందని అన్నారు. ముఖ్యంగా దేశభక్తి సామాజిక బాధ్యతలు పై అవగాహన వస్తుంది అన్నారు. ఎన్ సి సి బి సి సర్టిఫికెట్లు ఉండడం వలన ఉద్యోగ అవకాశాలు ఉన్నత చదువులకు అవకాశం ఉంటుందని ఇది విద్యార్థులు గ్రహించాలని అన్నారు. ఎన్సిసి క్యాంపులలో మ్యాప్ రీడింగ్,వెపన్ ట్రైనింగ్, డ్రిల్లు వంటి అంశాలు నేర్చుకుంటారని. ఆరోగ్య పరిరక్షణ జాగ్రత్తలు కూడా నేర్చుకుంటారని అన్నారు. సోషల్ సర్వీస్ ఆక్టివిటీస్ లో పాలు పంచుకోవడం వలన ఐక్యత అనుకూల దృక్పథం కలుగుతుందన్నారు. విద్యార్థులు ఏదైనా చేయగలను అనే ఆత్మవిశ్వాసం కలిగి ఉండాలని ఎన్ని అవాంతరాలు ఎదురైనా అపజయాలు ఎదురైనా కిందపడిన లేచి మళ్లీ సాధించే దిశగా కష్టపడాలని అన్నారు. ఆత్మ విశ్వాసముతో ముందుకు వెళ్లాలని అప్పుడు విజయం మీ వెంటనే ఉంటుందని అన్నారు. కళాశాల చైర్మన్ ప్రొఫెసర్ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ తమ కళాశాలలో ఎన్సిసి బాయ్స్ మరియు గర్ల్స్ కు ప్రత్యేక విభాగాలు ఉన్నాయని అన్నారు. ఎన్సిసి లో యువత అభివృద్ధి



ఉద్యమం, దేశ నిర్మాణానికి అపారమైన సామర్థ్యాన్ని,అంకితభావం,నిబద్ధత వారి సర్వతో ముఖాభివృద్ధికి ఎన్నో అవకాశాలను ఎన్సిసి కలిగిస్తుందని దాని ద్వారా విద్యార్థులు సమర్థవంతమైన నాయకులుగా తయారవుతారని ఉన్నతమైన పౌరులుగా మారుతారని విరివిగా సామాజిక సేవలలో పాల్గొనడం సాహసకృత్యాలపై శిక్షణ ఇవ్వడం వలన విస్తృత శ్రేణి కార్యకలాపాలలో వారికి అవగాహన కలిగించి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని అన్నారు.క్రమశిక్షణ నేర్చుకోవచ్చునని నేటి విద్యార్థులకు ఇది ఎంతో అవసరమని చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని మంచి ప్రవర్తన కలిగి ఉండాలని అన్నారు. భవిష్యత్తులో ఎన్సిసి కర్నూల్ విభాగం వారికి ఏ అవసరం సహాయ సహకారాలు కావాలన్నా తమ కళాశాల ముందు ఉంటుందని ఎన్సిసి క్యాంపులు కూడా సెలవులలో నిర్వహించుకోవచ్చునని అందుకు కావలసిన సౌకర్యాలు తమ కళాశాల కల్పిస్తుందని అన్నారు. ఎన్సిసి లో చేరడం వలన విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని అనేకమైన అవకాశాలు ఉంటాయని సాధారణ విద్యార్థుల కంటే ఎన్సిసి క్యాడెట్స్ అన్ని విషయాలలో ముందుంటారని ఇది సంతోషించదగ్గ అంశమని ముఖ్యంగా నంద్యాల పట్టణంలో ఈ కార్యక్రమం జరిగిన తమ కళాశాల క్యాడేట్స్ పాల్గొంటున్నారని



ఇది సంతోషించదగ్గ విషయమని అన్నారు.కళాశాల డైరెక్టర్ హేమంత్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఎన్సిసి లో చేరటం వలన నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవచ్చునని అన్నారు ముఖ్యంగా కెరియర్ డెవలప్మెంట్ అవుతుందని అన్నారు. స్వచ్ఛంద ప్రాతిపదికన ఎన్సిసి లో మీరు చేరుతారని మరి అలాంటప్పుడు మీకు తెలియకుండానే ఎన్నో మంచి విషయాలను నేర్చుకుంటారని అన్నారు. ఎన్సిసిలో చేరడం అదృష్టమని. కష్టపడే తత్వాన్ని అలవర్చుకోవచ్చునని అన్నారు. క్రమశిక్షణకు మారుపేరుగా ఎన్సిసి నిలుస్తుందని అన్నారు. ముఖ్యంగా ఎన్సిసి యూనిఫాంలో స్మార్ట్ గా కనిపిస్తారని అన్నారు. తదనంతరం కార్యక్రమంలో ముఖ్య అతిథి జోబి ఫిలిప్స్ ను కళాశాల యాజమాన్యం ఘనంగా మెమెంటో శాలువా తో సన్మానించారు. కార్యక్రమంలో ఎన్సిసి 9వ బెటాలియన్ స్టాఫ్ సుబేదార్ రవీంద్ర సింగ్, సుబేదార్ దీప్తిసింగ్, హవల్దార్ సి ఆర్ బి రెడ్డి హవల్దార్ షబీమ్ కళాశాల ఎన్సిసి ఆఫీసర్లు కేర్ టేకర్ ఆఫీసర్ లక్ష్మీ దుర్గ డాక్టర్ లలితా సరస్వతి లెఫ్టినెంట్ కమల్ ఖాన్ కళాశాల అధ్యాపకులు ఎన్సిసి క్యాడేట్స్ పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు. జనగణమన జాతీయగీతంతో కార్యక్రమం ముగించారు.

# జిఎంసి ఇంచార్జి మేయర్ : షేక్ సజిలా

గుంటూరు( ప్రశ్న న్యూస్ )నగరపాలక సంస్థ మేయర్ గా కావటి శివనాగ మనోహర్ నాయుడు ఈ నెల 15న రాజీనామా చేసిన దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం డిప్యూటీ మేయర్ షేక్ సజిలాను నూతన మేయర్ ఎన్నిక జరిగే వరకు ఇంచార్జి మేయర్ గా భాధ్యతలు తీసుకోవాలని శుక్రవారం ఉత్తర్వులు జారీ జరిగింది. సదరు ఉత్తర్వుల మేరకు శుక్రవారం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని మేయర్ కార్యాలయంలో కమిషనర్ పులి శ్రీనివాసులు, గుంటూరు తూర్పు, పశ్చిమ ఎంఎల్ఏలు నసీర్ అహ్మద్, గల్లా మాధవిల సమక్షంలో సజిలా ఇంచార్జి మేయర్ గా భాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నూతన ఇంచార్జి మేయర్ గా భాధ్యతలు తీసుకున్న సజిలా మాట్లాడుతూ గుంటూరు నగరంలో మౌలిక వసతులైన పారిశుధ్యం, త్రాగునీటి సరఫరా, వీధి దీపాలతోపాటు అభివృద్ధి పనులను ప్రజా ప్రతినిధులు, అధికారుల సహకారంతో చేపడతామని తెలిపారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటామని, తనకు మేయర్ గా అవకాశం కల్పించిన ప్రభుత్వానికి, ప్రజా ప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపారు. కమిషనర్ మాట్లాడుతూ మేయర్ రాజీనామా చేసిన దృష్ట్యా ప్రభుత్వ ఆదేశాల మేరకు డిప్యూటీ మేయర్ సజిలా మేయర్ గా భాధ్యతలు తీసుకున్నారని, అధికార వర్గం పూర్తి సహకారం అందిస్తుందని తెలిపారు. త్వరలో ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు రెగ్యులర్ మేయర్ ఎన్నికకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ నెల 25న గత మేయర్ రాజీనామా ఆమోదం కోసం అత్యవసర సమావేశం జరుగుతుందని తెలిపారు. తూర్పు నియోజకవర్గ ఎంఎల్ఏ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సిఎఫ్ఎంఎస్ రద్దు ద్వారా స్థానిక సంస్థలను బలోపేతం దిశగా చర్యలు తీసుకుంటుందన్నారు. గత 4 ఏళ్లల్లో నగరాభివృద్ధి కుంటుపడిందని, కూటమి ప్రభుత్వం మేయర్ త్వరలో భాధ్యతలు తీసుకున్న అనంతరం నగర సమగ్రాభివృద్ధి దిశగా ప్రణాళికాబద్దంగా కృషి చేస్తామని తెలిపారు. పశ్చిమ నియోజకవర్గ ఎంఎల్ఏ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన



9 నెలల కాలంలోనే నగరాభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుందన్నారు. నగర ఇంచార్జి మేయర్ గా మహిళకు అవకాశం కల్పించిన ముఖ్యమంత్రివర్యులకు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. రానున్న రోజుల్లో రెగ్యులర్ మేయర్ ఎన్నిక అనంతరం రాష్ట్రంలోనే గుంటూరు నగరపాలక సంస్థ బెస్ట్ నగరంగా ఉండేలా అభివృద్ధి చేస్తామని తెలిపారు. అనంతరం ఏపిఐడిసి చైర్మన్ డేగల ప్రభాకర్, ఏపి ఎల్ఐడిసి చైర్మన్ పిల్లి మాణిక్యాలరావు, ఏపిటిఎస్ చైర్మన్ మన్నవ మోహన కృష్ణ, టిడిపి ఫ్లోర్ లీడర్ కోవెలమూడి రవీంధ్ర, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు ఇంచార్జి మేయర్ షేక్ సజిలాను అభినందించారు.

## అగ్గిపెట్టెలో ఇమిడే చీరకు
# అబ్బురపడిన మిస్ వరల్డ్




**సిరిసిల్ల** సిరిసిల్ల నేతన్న ప్రతిభకు మిస్ వరల్డ్ క్రిస్టినా పిస్కోవా అబ్బురపడ్డారు. జిల్లా కేంద్రానికి చెందిన నేత కళాకారుడు వెల్ది హరిప్రసాద్ నేసిన అగ్గిపెట్టెలో ఇమిడే చీరను చూసి ఆశ్చర్యానికి గురయ్యారు.ఇంత చిన్న అగ్గిపెట్టెలో అమరిన చీరను నేసిన నేతన్నను అభినందించారు. వివరాల్లోకి వెళితే 2025 మిస్ వరల్డ్ పోటీలకు హైదరాబాద్ ఆతిథ్యమిస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో గురువారం 2024 మిస్ వరల్డ్ పోటీలలో విజేతగా నిలిచిన చెక్ రిపబ్లిక్ అందాల భామ క్రిస్టినా హైదరాబాద్ సందర్శించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలోని చేనేత కళాకారుల అద్భుత పనితీరును మిస్ వరల్డ్ క్రిష్టినాకు పరిచయం చేశారు. అందులో భాగంగా సిరిసిల్ల నేతన్నల ప్రతిభను ఖండాంతరాలకు వ్యాపింప చేసిన వెల్ది హరిప్రసాద్ తాను నేసిన చేనేతలను మిస్ వరల్డ్ కు చూపించారు. అద్భుత నైపుణ్యంతో నేసిన చేనేత వస్త్రాలను చూసిన మిస్ వరల్డ్ క్రిస్టినా నేతన్న పనితీరుకు మంత్రముగ్ధులయ్యారు.అగ్గిపెట్టెలో ఇమిడి చీరను ప్రత్యేకంగా తన భుజాలపై వేసుకొని ఫోటోలకు ఫోజులిచ్చారు. మిస్ వరల్డ్ సిరిసిల్ల చేనేతలను ప్రశంసించడం పట్ల నేత కళాకారుడు హరి ప్రసాద్ ఆనందం వ్యక్తం చేశారు. సిరిసిల్ల నేతన్నల కీర్తిని విశ్వవ్యాప్తం చేసే దిశగా మరిన్ని ఆవిష్కరణలను రూపొందిస్తానని హామీ ఇచ్చారు.

# కోటి డెబ్బై లక్షల ఆస్తి పన్ను చెల్లించిన కోర్టు

**మెదక్** 2004 నుండి పెండింగ్ లో సుమారు ఒక కోటి 70 లక్షల పైచిలుకు ఆస్తి పన్నును మెదక్ జిల్లా కోర్టు సముదాయం యొక్క ఆస్తి పన్ను మున్సిపల్ కమిషనర్ సహకారంతో, ఆర్ ఓ మేడం భవాని. వార్డ్ ఆఫీసర్ ప్రహ్లాద్ మరియు మున్సిపల్ సిబ్బంది కృషితో 1,70,42.046. మున్సిపల్ కార్యాలయానికి కోర్టు వారు చెల్లించారు. సహకరించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి లక్ష్మీ శారద కి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

## ఉమ్మడి వరంగల్‌లో
# పది పరీక్షలు ప్రారంభం

**వరంగల్** వరంగల్ ఉమ్మడి జిల్లాలో టెన్త్ పరీక్షలు శుక్రవారం ప్రారంభం అయ్యాయి. అధికారులు పరీక్షలకు అన్ని ఏర్పాట్లు చేసారు. ఈసారి ఐదునిమిషాలు ఆలస్యమైనా అనుమతించమన్నారు అధికారులు. పరీక్ష డ్యూటీ కి వచ్చే ఇన్విజిలేటర్లు మొబైల్స్ తీసుకురావద్దని ఆదేశించారు. పరీక్ష కేంద్రాల దగ్గర సెక్షన్ 163 బీఎన్ఎస్ అమలు చేసారు. సీసీ కెమెరాలతో పూర్తి పర్యవేక్షణ చేస్తున్నారు. వరంగల్ ఉమ్మడి జిల్లాలో245 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసారు. హనుమకొండ జిల్లాలో 67 పరీక్షా కేంద్రాలు,వరంగల్ జిల్లాలో 49 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసారు. ములుగు జిల్లాలో21 పరీక్షా కేంద్రాలు, భూపాలపల్లి జిల్లాలో 21 పరీక్షా కేంద్రాలు వున్నాయి. జనగామ జిల్లాలో 41 పరీక్షా కేంద్రాలు, మహబూబాబాద్ జిల్లాలో 46 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసారు.

## వైకుంఠం క్యూ కాంప్లెక్స్ నుంచి
# ముఖ్యమంత్రి ఆలయ ప్రవేశం

**తిరుమల** తన మనవడు నారా దేవాన్ష్ పుట్టినరోజు సందర్భంగా కుటుంబ సమేతంగా తిరుమల చేరుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాత్రి పద్మావతి అతిథి గృహంలో బస చేశారు. శుక్రవారం ఉదయం సాంప్రదాయ వస్త్రాలతో చంద్రబాబు దంపతులు మనవడు దేవాన్ష్, కొడుకు లోకేశ్, కోడలు బ్రాహ్మణితో కలిసి వైకుంఠకు కాంప్లెక్స్ ద్వారా శ్రీవారి ఆలయంలోకి ప్రవేశించారు. వీరికి ఆలయ అర్చకులు ఇస్థికాల్ స్వాగతం పలికారు.

# వర్గీకరణపై చర్చ పెట్టాలి

**అమరావతి** వర్గీకరణపై చర్చ పెట్టమని కోరితే ఈ ప్రభుత్వం పెడచెవిన పెట్టిందని మండలిలో విపక్ష నేత బొత్స సత్యనారాయణ అన్నారు. ఈ ప్రభుత్వ వైఖరిని వైయస్ఆర్ సీపీ తప్పు పడుతోంది. షెడ్యూల్ కులాల్లో ఉన్న అందరికీ మేలు జరగాలని, న్యాయం జరగాలని మేం డిమాండ్ చేస్తున్నాం. రాజకీయ స్వార్థం కోసం, అవసరాల కోసం, రాజకీయ ఎత్తుగడలతో ఈ కార్యక్రమం చేయడం తగదని కూటమిని హెచ్చరిస్తున్నామని అన్నారు.

# సికింద్రాబాద్‌లో పది పరీక్షలు

**సికింద్రాబాద్** పదవ తరగతి పరీక్షల నేపథ్యంలో ఉదయం ఏడు గంటల నుండి విద్యార్థులు తల్లిదండ్రుల తో కలిసి పరీక్షా కేంద్రాల వద్దకు చేరుకున్నారు. హాలు వద్ద ఏర్పాటుచేసిన బోర్డులో తమ హాల్ టికెట్ నంబరు ఈ తరగతి గదిలో కేటాయించారు

అనే విషయాన్ని చెక్ చేసుకుని ఆత్రుతగా తమ తమ తరగతి గదులకు పరుగులు తీశారు. పరీక్ష కేంద్రాల వద్ద హాల్ టికెట్లను పరిశీలించడంతోపాటు క్షుణ్ణంగా తనిఖీలు చేసి లోపలకు అధ్యాపకులు సిబ్బంది విద్యార్థులను అనుమతించారు. ప్రభుత్వం ఆదేశాల మేరకు పరీక్షా కేంద్రాల వద్ద విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాట్లు చేశారు. లా అండ్ ఆర్డర్ ట్రాఫిక్ పోలీసులు సైతం ట్రాఫిక్కును క్లియర్ చేయడంతో పాటు విద్యార్థులకు ఎటువంటి ఆటంకాలు కలగకుండా సహకరించారు. అంతేకాకుండా వారు పరీక్షలు బాగా రాయాలని శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్ల కార్డులు ప్రదర్శించారు.

## వృద్ధాలను రోడ్ల పక్కన, డ్రైన్లలో
# వేయకండి: కమిషనర్



గుంటూరు( ప్రశ్న న్యూస్ )నగరంలో ఉధృతంగా ప్రత్యేక పారిశుధ్య పనులు చేపట్టామని, నగర ప్రజలు, వ్యాపార సంస్థలు కూడా వ్యర్థాలను రోడ్ల పక్కన, డ్రైన్లలో వేయకుండా సహకరించాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు కోరారు. శుక్రవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో ప్రత్యేక పారిశుధ్య పనుల కోసం కేటాయించిన కార్మికులు, వాహనాలను కమిషనర్ పరిశీలించి, సంబందిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వార్డ్ ల వారీగా భవన నిర్మాణ వ్యర్థాలు, చెట్ల కొమ్మలు పలు ప్రాంతాల్లో దీర్ఘకాలంగా ఉన్నాయని, అటువంటి వాటిని ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ లో భాగంగా తొలగిస్తున్నామన్నారు. ప్రత్యేక డ్రైవ్ లో రెగ్యులర్ గా జరిగే పారిశుధ్య పనులకు ఆటంకం లేకుండా రోజువారీ వేతనంపై కార్మికులను, ట్రాక్టర్లు, జెసిబిలను అద్దె ప్రాతిపదికన తీసుకున్నామన్నారు. ఇప్పటికే వార్డ్ ల వారీగా శానిటరీ ఇన్స్పెక్టర్లలకు వాహనాలను, కార్మికులను కేటాయించి సమగ్రంగా వార్డ్ పరిశుభ్రతకు చర్యలు తీసుకోవాలని ఆదేశించామన్నారు. ప్రధానంగా భవన నిర్మాణ వ్యర్థాలు, డ్రైన్లు, రోడ్ల ఏర్పాటు అనంతరం ఉండే వ్యర్థాలు, చెట్ల కొమ్మలు వంటి వాటిని పూర్తిగా తొలగించాలన్నారు. ఆయా ప్రాంతాల్లో షెడ్యూల్ మేరకు జరిగే పనులను డ్రోన్ల ద్వారా పర్యవేక్షణ చేస్తామని, పనులకు ముందు అనంతరం ఫోటోలు, వివరాలు నమోదు చేయాలన్నారు.కార్యక్రమంలో బయాలజిస్ట్ రామారావు, ఎస్ఎస్ లు రాంబాబు, ఆయూబ్ ఖాన్, ఇంజినీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

## కౌలు రైతుల చట్టం ప్రభుత్వాలు
# వెంటనే అమలు చెయ్యాలి: జమలయ్య

అమరావతి (ప్రశ్న న్యూస్ ) నూతన కౌలురైతుల చట్టం వెంటనే తీసుకురావాలని కోరుతూ ఈనెల 25 నుండి 31 తేదీ వరకు రైతు సేవా కేంద్రాల్లోని అధికారులకు వినతిపత్రాలు ఇచ్చి వారి ద్వారా వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడుకు పంపించాలని ఆంధ్రప్రదేశ్ కౌలురైతుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎ.కాటమయ్య, ప్రధాన కార్యదర్శి జమలయ్య పిలుపునిచ్చారు.ఎన్నికల సందర్భంగా కూటమి నాయకులు మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన వెంటనే కౌలురైతులకు భూ యజమాని ప్రమేయం లేకుండానే నేరుగా కౌలురైతులను గుర్తించి సులభంగా గుర్తింపు కార్డులు జారీ చేస్తామని, అందుకు నూతన కౌలు చట్టం తీసుకొస్తామని వాగ్దానం చేశారు.ఊరు, ఊరు తిరిగి ప్రచారం చేశారన్నారు.కానీ ఇంతవరకు కౌలుచట్టం తీసుకు రాకుండా నమ్మి ఓట్లు వేసినా కౌలురైతులను కూటమి ప్రభుత్వం నిలువును ముంచింది. అధికారంలోకి వచ్చిన తర్వాత వివిధ ప్రాంతాల్లో భూ యజమానుల, కౌలురైతులతో సమావేశాలు నిర్వహించారనీ కానీ కౌలుచట్టం ఇంతవరకు రూపు దాల్చలేదన్నారు. ఖరీఫ్,రబీ పూర్తయ్యాయి.రెండు బడ్జెట్ ల సమావేశాలు అయిపోయినప్పటికీ కౌలు చట్టం తీసుకు రాకుండా కాలయాపన చేస్తుంది. గత సీజన్లోనే కౌలుచట్టం గురించి ప్రశ్నిస్తే ఈ యాడాదిలోనే చట్టం తీసుకొస్తామని అనేక సార్లు పత్రికా ముఖంగా చెప్పారు. అయినా ఇంతవరకు అతి గతి లేదు. దీనివల్ల గతేడాది వాస్తవసాగుదారులైన కౌలురైతులు కౌలు గుర్తింపు కార్డులు పొందలేకపోయారన్నారు.ఇ-పంటలో నమోదు చేసుకోలేకపోయారని దింతో వరదలు, తుఫానులు సంభవించి పంటలు దెబ్బతిని నష్టపోయిన కౌలురైతులు ఇన్ పుట్ సబ్సిడీలు పొందలేకపోయారన్నారు.

ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో కౌలురైతులు తమ పంటలను అమ్ముకునే వెసులబాటు లేకుండా పోయిందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చే నగదు బదిలీ పథకాలు కూడా అందడం లేదన్నారు. ఏప్రిల్ 1వ తేదీ నుంచి రాబోయే సంవత్సరానికి కౌలు గుర్తింపు కార్డు జారీ చేయటానికి షెడ్యూల్ ప్రకటిస్తారని కాబట్టి ఆర్డినెన్స్ రూపంలోనైనా తక్షణమే కౌలురైతులరక్షణ, సంక్షేమానికి నూతన కౌలుచట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు.గ్రామసభలు నిర్వహించి భూ యజమాని ప్రమేయం లేకుండానే కౌలురైతులను గుర్తించి సులభంగా గుర్తింపు కార్డులు జారీ చేయాలని కోరారు. భూ యజమాని తీసుకునే రుణంతో సంబంధం లేకుండా గుర్తింపు కార్డు కలిగిన ప్రతి కౌలు రైతుకి స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం పంట రుణాలు జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు భూమిలేని ప్రతి కౌలురైతు కుటుంబానికి రూ.20 వేలు పెట్టుబడి సాయం కింద అందించాలని కోరారు. భూసారాన్ని పెంచడానికి సాయిల్ టెస్ట్ ఆధారంగా సూక్ష్మ పోషకాలను 90 శాతం సబ్సిడీతో కౌలురైతులకు అందించాలని తదితర డిమాండ్ల పరిష్కారానికి



ఈనెల 25 నుంచి 31 వరకు గ్రామ రైతు సేవా కేంద్రాల వద్ద ఆందోళన నిర్వహించి వినతిపత్రాలు సమర్పించాలని ఆంధ్రప్రదేశ్ కౌలురైతులసంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎ.కాటమయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జమలయ్య కోరారు.

# వేసవిలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు తీసుకోండి

**- డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ**



దర్శి(ప్రశ్న న్యూస్) ప్రకాశం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం కలెక్టర్ నీ దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గొట్టిపాటి లక్ష్మీ మర్యాదపూర్వకంగా కలుసుకొని నియోజకవర్గంలోని సమస్యలను విన్నవించారు. ముఖ్యంగా రానున్న వేసవిలో దర్శి పట్టణంలో మరియు గ్రామాలలో నీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో సంబంధిత అధికారులను అప్రమత్తం చేయాలని కోరారు. అవసరమైన గ్రామాలలో పట్టణంలో వాటర్ ట్యాంకుల ద్వారా మంచినీటి అందించాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా సాగర్ కాలువ నీటిని కూడా అందించాలని కోరారు. తాగునీటి అంశంపై జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించి వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా తగిన చర్యలు తీసుకుంటున్నట్లు ఆమె తెలిపారు. ఇప్పటికే గ్రామాలలో చెరువులన్నీ నీటితో నింపామని వాటర్ ట్యాంకుల్లో కూడా నీరు ఉంచామని ఇప్పటికే ట్యాంకుల ద్వారా కూడా నీటిని సరఫరా చేస్తున్నామని ఇంకా అవసరమైన చోట కూడా సరఫరా లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా తాగునీటి ఎద్దడి ఏర్పడకుండా జాగ్రత్తలు తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చారు అని లక్ష్మీ తెలిపారు. అదే విధంగా ఎస్సీ, ఎస్టీ కాలనీలా అంతర్గత రోడ్లు అనుబంధ రోడ్లను నిర్మించేందుకు అవసరమైన నిధులు మంజూరు చేయాలని మౌలిక వసతులను కల్పించాలని డాక్టర్ లక్ష్మీ కోరారు. దీనిపై కూడా కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. 50 లక్షల రూపాయల నిధులతో తిమ్మాయిపాలెం నుండీ ఎస్టీ కాలనీ, కట్టుబడి వారి పాలెం నుండీ ఎస్సీ కాలనీ రోడ్డును నిర్మించేందుకు అనుమతి మంజూరు చేసినట్లు లక్ష్మీ తెలిపారు. అంతేకాక పెండింగ్ బిల్లులు వివిధ కార్యాలయంలో సిబ్బంది కొరత మరికొన్ని ప్రజా సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లినట్లు ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీ తెలిపారు.

# టిడిపి పాలనలో ప్రజలు సుఖశాంతులతో జీవిస్తున్నారు

**- డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ**

దర్శి (ప్రశ్న న్యూస్)పట్టణం లో శుక్రవారం జరిగిన ప్రసన్నాంజనేయ స్వామి తిరుణాల సందర్భంగా దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ మెయిన్ బజార్ లోని ఆంజనేయ స్వామి మరియు కురిచేడు రోడ్ లోని ఆంజనేయ స్వామి వర్లను దర్శనం చేసుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి ఆశీస్సులు తీసుకున్నారు. తదుపరి ఆర్యవైశ్య నాయకులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. దర్శి పట్టణం లో టిడిపి నాయకులు ఏర్పాటు చేసిన మజ్జిగ, పులిహోర పంపిణీ కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీ మాట్లాడుతూ 9 నెలల పాటు కూటమి పాలనలో ప్రజలు స్వేచ్ఛగా తమ హక్కులను కాపాడుకుంటూ ఆనందంగా జీవిస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఐటీ శాఖ మంత్రి లోకేష్ బాబు సారథ్యంలో ఆంధ్ర రాష్ట్రంలో అభివృద్ధి పరుగులు తీస్తుంది. సంక్షేమం ప్రజలందరికీ అందుతుంది అని అన్నారు ఐదేళ్ల వైసిపి విధ్వంసకర వినాశన పాలన నుండి రాష్ట్రా పరిపాలనను దాడిలో పెట్టి సంక్షోభం నుండి అభివృద్ధి వైపు అడుగులు తీసుకున్నారంటే మన నాయకుల చిత్త శుద్ధి కారణంగా అని చెప్పవచ్చుఅని అన్నారు . అదే స్పూర్తితో దర్శి ప్రాంతంలో ముఖ్యంగా పట్టణంలో వైసిపి ప్రభుత్వం లో నిర్లక్ష్యంగా అసంపూర్తిగా వదిలేసిన ప్రాజెక్టును పూర్తి చేయాలన్న సంకల్పంతో నేను నిత్యం మీ సేవకురాలుగా పనిచేస్తున్నాను అని అన్నారు. వారంలో ఆరు రోజులు ఇక్కడే ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాను అని తెలిపారు. ఒక్కొక్క ప్రాజెక్టును పూర్తి చేసేందుకు ముఖ్యమంత్రి , జిల్లా మంత్రి డొలాబాల వీరాంజనేయ స్వామి , గొట్టిపాటి రవికుమార్ సహకారంతో జిల్లా అధికార యంత్రాంగం సహకారంతో అభివృద్ధి చేయాలన్న సంకల్పంతో ముందుకు వెళుతున్నాను అని అన్నారు.



ఇందులో భాగంగానే దొనకొండ ప్రాంతంలో వలసలు నివారించి అభివృద్ధి ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు సోలార్ పార్కు త్వరలో రూపుదిద్దుకోబోతుందన్నారు. దర్శి పట్టణంలో ఇంటర్నేషనల్ డ్రైవింగ్ స్కూల్, అన్న క్యాంటిన్ ఏర్పాటు, డిగ్రీ కళాశాల శాశ్వత భవనాల నిర్మాణం, కోల్డ్ స్టోరేజ్ నిర్మాణం, టీటీడీ కళ్యాణం మండపం నిర్మాణం, దొనకొండ నుండి వెంకటాచలం పల్లి రెండు రోడ్డులు గా విస్తరణ పనులు ఇలా అభివృద్ధి ఉపాధి అవకాశాల కోసం దర్శిని అభివృద్ధి ప్రాంతంగా మార్చేందుకు మీ సేవకురాలుగా పనిచేస్తున్నానని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమం లో దర్శి నగర పంచాయతీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, వైస్ చైర్మన్ లు, కౌన్సిలర్లు, మహిళలు, టిడిపి నాయకులు దారం సుబ్బారావు, దేవతి మహానంద, చిన్నా, వాసు, మధు, కర్నా శ్రీను తదితర నాయకులు టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# పెద్ద ఎత్తున పంట నీటి కుంటలను నిర్మించండి

**- జిల్లాలో పల్లె పండుగ లో భాగంగా**

**151.98 కిలోమీటర్లు సిసి రోడ్లు పూర్తి చేశాం: జిల్లా కలెక్టర్**



చిత్తూరు( ప్రశ్న న్యూస్)జల సంరక్షణ చర్యల్లో భాగంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పెద్ద ఎత్తున పంట నీటి కుంటల నిర్మాణం చేపట్టాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా శుక్రవారం అన్ని జిల్లాల కలెక్టర్లతో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పల్లె పండుగ, ఫారం ఫాండ్స్ నిర్మాణం, ఉపాధి హామీ పథకం అమలుపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ వర్షపు నీటిని ఒడిసిపట్టేందుకు రానున్న కాలంలో నీటి ఎద్దడిని నివారించేందుకు పంట నీటి కుంటల నిర్మాణం ఎంతగానో తోడ్పడు తుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 1.5 లక్షల పంట నీటి కుంటలను జూన్ నెలాఖరు లోగా నిర్మించేందుకు జిల్లాల వారీగా ప్రణాళికతో ముందుకు వెళ్లాలన్నారు. వేసవిలో ఉపాధి కూలీలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన తాగునీటి సౌకర్యం ఏర్పాట్లను చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా మంజూరైన సిసి రోడ్లు,గోకులం షెడ్ల నిర్మాణం పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. జిల్లా లో పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా 207.5 8 కిలోమీటర్లు సిసి రోడ్లు మంజూరు కాగా ఇప్పటివరకు 151.98 కిలోమీటర్ల సిసి రోడ్లు పూర్తి చేశామని, ఫారం ఫాన్స్ లక్ష్యం 12,984 కాగా 17,009 మంజూరు చేయడం జరిగిందని, ఇందులో 2938 గ్రౌండింగ్ చేయగా 1283 పూర్తి చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ వివరించారు.వీడియో కాన్ఫరెన్స్ కు చిత్తూరు జిల్లా నుండి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ డ్వామా పిడి రవికుమార్ హాజరయ్యారు.

## లక్ష్యం మేరకు నీటి కుంటల
# ఏర్పాటుకు చర్యలు తీసుకోండి

**జిల్లా కలెక్టర్ రాజకుమారి**




నంద్యాల(ప్రశ్న న్యూస్ ) ఈనెల 22న ప్రపంచ జల దినోత్సవం పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా లక్ష్యం మేరకు నీటి కుంటల పనులను ప్రారంభించి పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి అధికారులు సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం విజయవాడ సచివాలయం నుండి ప్రపంచ జల దినోత్సవం, పల్లె పండుగ పనుల ప్రగతిపై జిల్లా కలెక్టర్లు, పంచాయతీరాజ్ మరియు గ్రామీణ అభివృద్ధి శాఖల అధికారులతో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి, అటవీశాఖ మంత్రి పవన్ కళ్యాణ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించి తీసుకోవాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలో 1/3 వ వంతు అటవీ భూములు ఉన్నాయని. 14 మండలాలలో 48 చెంచు గూడెంలలో గిరిజనులు నివసిస్తున్నారని ఆర్ఓఎఫ్ఆర్ కింద ఇచ్చిన పంట పొలాలలో నీటి నిల్వ కోసం నీటి కుంటల ఏర్పాటుకు అనుమతించాలని డిప్యూటీ సీఎంను కోరారు.

నల్లమల అటవీ ప్రాంతంలో గిరిజనులకు ఇచ్చిన భూములలో జాతీయ గ్రామీణ ఉపాధి పథకాన్ని అనుసంధానం చేసి ఫారం పాండ్ల ఏర్పాటుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ కోరారు. అనంతరం జిల్లా కలెక్టర్ రాజకుమారి సంబంధిత అధికారులతో మాట్లాడుతూ నీటి సంరక్షణ చర్యలను పటిష్టంగా అమలు చేయాలన్నారు. ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా శనివారం రోజు జిల్లా వ్యాప్తంగా 2,590 ఫారం పాండ్ల నిర్మాణ లక్ష్యానికి కాను 1380 నీటి కుంటల నిర్మాణానికి మంజూరులు ఇచ్చామని ఇప్పటివరకు 921 గ్రౌండింగ్ చేయగా 120 పూర్తి చేశామన్నారు. పెండింగ్ లో ఉన్న ఫారం పాండ్ల నిర్మాణాలను పూర్తి చేసేందుకు తగు చర్యలు తీసుకోవడంతో పాటు ఇంకా నిర్మాణం చేపట్టని 1669 ఫారం పాండ్ల గ్రౌండింగ్ కు రైతులను మోటివేట్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

అలాగే పల్లె పండుగ కార్యక్రమంలో చేపట్టిన 854 మినీ గోకులం షెడ్ల లక్ష్యానికి గాను 555 గోకులం షెడ్లు పూర్తి చేశామని మిగిలినవి త్వరితగతన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలో 150.55 కిలోమీటర్ల సిమెంట్ రోడ్ల నిర్మాణం లక్ష్యం కాగా ఇప్పటివరకు 146.69 కిలోమీటర్ల సిమెంటు రోడ్ల నిర్మాణం పూర్తి చేసి రాష్ట్రంలోనే ప్రథమ స్థానం నిల్చామని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ రాజకమారి, డిఆర్ఓ రాము నాయక్, డ్వామా పిడి వెంకటసుబ్బయ్య, పంచాయతీరాజ్ ఎస్ఈ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# శభాష్ పోలీస్ సాబ్ అలుపు ఎరగని యోధుడు

**- పట్టు వదలని విక్రమార్కుడిలా వాహనదారుల అవస్థలను దృష్టిలో పెట్టుకొని ప్రజల క్షేమమే నా క్షేమము అంటూ**

**- విధులు నిర్వహిస్తున్న పోలీస్ సార్ కు వాహనదారుల అభినందనలు**



ఇబ్రహీంపట్నం( ప్రశ్న న్యూస్ )మైలవరం వైపు వెళ్లే నేషనల్ హైవేపై వాహనదారులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ఇబ్రహీంపట్నం సర్కిల్ ఇన్స్పెక్టర్ తో సంప్రదించి వారి ఆదేశాల మేరకు నేషనల్ హైవేఅధికారులతో మాట్లాడి వాహనదారులకు పాదచారులకు ఎటువంటి ఇబ్బందులు కలపకుండా ఏ అసంఘిక కార్యకలాపాలకు తావు లేకుండా ఇబ్రహీంపట్నం సర్కిల్ కు వచ్చిన అతి తక్కువ సమయంలోనే ప్రజల మన్ననలు పొందుతూ వాహనదారులరాకపోకలకు ఎటువంటి ఆటంకాలు కలుగ కుండా ఆయనకిచ్చిన మ్యాన్ పవర్ తక్కువైనా కూడా సాయ శక్తుల కృషి చేస్తూ విధి నిర్వహణయే లక్ష్యం గా పని చేస్తున్నాడు.ఈ సందర్భంగా పలువురు అభినందనలు పొందుతూ తన కర్తవ్యం నిర్వహణ లో ఎంతో నిర్వహించడం తో ట్రాఫిక్ ఎస్ఐ, బి, లక్ష్మన్ను పలువురు ప్రజా ప్రతినిధులు అభినందిస్తున్న రు ఇబ్రహీంపట్నం మండల ప్రజలను ఉద్దేశించి మీ ఆశీస్సులే నాకు దీవెనలు అంటున్న ఎస్సై లక్ష్మణ్.

# సజావుగా పదో తరగతి పరీక్షలు

**- జిల్లా కలెక్టర్ లక్ష్మీశ**

విజయవాడ ( ప్రశ్న న్యూస్ )జిల్లాలో పదో తరగతి పరీక్షలు ప్రశాంత వాతావరణంలో సజావుగా సాగుతున్నాయని, పొరపాట్లకు తావులేకుండా పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. కలెక్టర్ లక్ష్మీశ విజయవాడ సూర్యారావుపేటలోని కర్నాటి రామ్మోహన్‌రావు మునిసిపల్



ఉన్నతపాఠశాల పరీక్ష కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎలాంటి ఇబ్బందీ లేకుండా విద్యార్థులు పరీక్ష రాసేందుకు పాఠశాలలో చేసిన ఏర్పాట్లను పరిశీలించారు. వేసవి నేపథ్యంలో తాగునీటికి , ఇతర వసతులకు ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. విద్యుత్ సరఫరాలోనూ ఎలాంటి సమస్యలు లేకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వైద్య శిబిరాన్ని, ప్రాథమిక చికిత్సకు చేసిన ఏర్పాట్లను పరిశీలించారు. ప్రభుత్వ మార్గదర్శకాలను తు.చ. తప్పకుండా పాటించాలని, భద్రతతో పాటు చెక్ లిస్ట్ ప్రకారం అన్ని విషయాల్లోనూ జాగ్రత్తగా ఉండాలని అధికారులను, సిబ్బందికి కలెక్టర్ లక్ష్మీశ సూచించారు.

# యోగా నేర్చుకోండి

## ఆరోగ్యంగా జీవించండి: ఆల్లె సత్తయ్య

### సమ్మర్ క్యాంప్ లో ప్రత్యేక శిక్షణ



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) నేటి తరంలో ఆరోగ్యం కోసం అందరం యోగ ప్రాణాయామం చేయాలని యోగా గురు ఆల్లె సత్తయ్య తెలిపారు యోగాగురువు రాందేవ్ బాబా వద్ద యోగ శిక్షణ పొంది ఆరోగ్యమే మహా భాగ్యం అనే సత్సంకల్ప దీక్షతో కొంత కాలంగా సమాజ సేవలో అంకితమై అక్కడక్కడా శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేసి యోగ శిక్షణ నిర్వహిస్తున్నాను. ప్రస్తుత తరుణంలో కలుషితమైన వాతావరణం మనని నిత్యం రోగాలా బారిన పడవేస్తున్న సమయం ఇది.భుజించే పదార్థలలో అన్ని కల్తీ.ఎటు చూసిన ఆరోగ్యం పై పెను భారం పడి రకరకాల వ్యాధులు సోకి బాధపడుతున్న వారేందరో నిత్యం మన ముందర తారాస పడుతువుంటారు. ప్రతి మానవుడిని వెంటాడి వేటాడుతున్నాయి. వీటిని కట్టడి చేయాలంటే యోగ ఒక్కటే మార్గం 10సం"రాల వయస్సు నుండి 100 సం రాల వృద్ధులు కూడా ఎలాంటి ఆయాసం లేకుండా సునాయాసంగా చేయు ప్రక్రియ యోగ అని సత్తయ్య తెలిపారు. మన బస్తీ వాసులు ఆరోగ్యంగా, ఉల్లాసంగా, ఉత్సాహాంగా ఉండే విధంగా "యోగ"శిక్షణ తరగతులు నిర్వహిస్తానని అల్లె సత్తయ్య పేర్కొన్నారు. ఈ శిక్షణ ఉచితం ఎలాంటి డబ్బులు ఉండవు.ఉదయం నిర్వహిస్తామని సత్తయ్య తెలిపారు. సమ్మర్ క్యాంప్ సంపూర్ణ ఆరోగ్యం మన ఆరోగ్యం మన పై ఆధారపడి ఉంది మీరు మాకు సమయాన్ని ఇవ్వండి మీ ఆరోగ్యం పట్ల మేము మీకు సమయాన్ని ఇస్తాము పతాంజలి యోగ దక్షిణ జిల్లా పూల్ బాగ్ చమన్ లక్ష్మేశ్వర టెంపుల్ మిత్ర క్లబ్ ప్రతిరోజు నిరంతరము ఉదయం 6:30 నుండి 7:30 వరకు ఉచిత యోగ శిక్షణ జ్ఞాన భారతి స్కూల్ సాయంత్రము 6:30 నుండి 7:30 వరకు ఉంటుందన్నారు. సంప్రదించవలసిన నెంబర్ 9490995238.

# ఇటుక బట్టలు అంటే భుజాలు ఎందుకు తడుముకుంటారు

- చర్చకు రమ్మంటే సాగదీస్తారేమిటి.?
- బిజెపి జిల్లా అధ్యక్షులు దినేష్ కుల చారి
చర్చకు ఆహ్వానిస్తే మీ ఎమ్మెల్యే రాలేదు
- డేటు టైము ప్లేస్ చెప్పండి చర్చకు సిద్ధం



ధర్పల్లి( ప్రశ్న న్యూస్)నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల కేంద్రంలో బిజెపి ధర్పల్లి మండల అధ్యక్షుడు మహిపాల్ యాదవ్ ఇంట్లో ప్రెస్ మీట్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ ప్రెస్ మీట్ కాంగ్రెస్ వారు ప్రెస్ మీట్ లో మాట్లాడుతున్న తప్పుడు మాటల్ని సరి చేయాల అని కోరుతున్నామన్నారు. మోడీ గురించి మాట్లాడేంత మీ దగ్గర లేదని మోడీ కాలికున్నది మీ ముఖంలో కూడా లేదని అన్నారు మాట్లాడే ముందు తెలుసుకొని మాట్లాడండి ఇటిక బట్టీల ఎమ్మెల్యే అంటే మీరెందుకు స్పందిస్తున్నారు. మా దినేష్ కులాచారి ఎమ్మెల్యేగా పోటీ చేసరు ఇప్పుడు బిజెపి జిల్లా అధ్యక్షుడిగా అయ్యారు మీ ఎమ్మెల్యే ఒక కాన్సెన్సీ కి ఎమ్మెల్యే అయితే దినేష్ కుల చారి జిల్లా అంతటికి బిజెపి పార్టీ అధ్యక్షుడు అది గురుతేరుగాలి ఇక్కడ లోకల్ నాయకులు ఒకటి కచ్చితంగా గుర్తుంచుకోవాలి. వార్డ్ మెంబర్గా కూడా గెలవని మీరు జిల్లా అధ్యక్షుని గురించి మాట్లాడతారా దమ్ముంటే మీ ఎమ్మెల్యేకు చెప్పండి డేటు టైం మీరు ఫిక్స్ చేయండి మేము ఎక్కడికైనా వస్తామని మేము వచ్చుడే కాదు దినేష్ తోలుకొని వస్తాం మాట్లాడండి ఏం అభివృద్ధి చేశారు 20 కోట్లు తెచ్చామని కాంగ్రెస్ నాయకులకు ఆ 20 కోట్లు ఎక్కడికొచ్చినయ్. ఎవరు పంపారు? రాష్ట్ర ప్రభుత్వానికి దమ్ము లేక భయపడుతూ స్థానిక ఎన్నికలు నిర్వహించకపోవడం మూలంగా స్థానిక ప్రజా ప్రతినిధులు లేకపోవడం వల్ల కేంద్రం ఇచ్చే ఎన్ఆర్ఈజీఎస్ పథకం కింద సాంక్షన్ అయిన పనులు మీ ఎమ్మెల్యే మీరు ఊర్లు పంచుకుంటున్నారు. నాకు ఇంత కమిషన్ నీకు అంత కమిషన్ అని భారతీయ జనతా పార్టీలో కమిషన్ లంటూ ఉండాయి స్వచ్ఛందంగా పనిచేస్తారంటూ కేంద్రంలో మోడీ జిల్లాలో ఏడి ఇద్దరు నాయకులు ఉన్నంతవరకు ఏ కేడి కూడా పనిచేయరు జవహర్ నవోదయ స్కూల్లు మంజూరయ్యాయి అని మా జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారి మీ ఎమ్మెల్యేకు ఫోన్ చేసి మాట్లాడారా లేదా అది తెలుసుకోండి పలువురు బిజెపి నాయకులు కలిసి కాంగ్రెస్ నాయకులకు హెచ్చరికలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో ధర్పల్లి మండల బిజెపి అధ్యక్షుడు జిర్ర మైపాల్ యాదవ్, సీనియర్ నాయకులు దాసు, మాజీ జెడ్పిటిసి కర్క గంగారెడ్డి, మురళి గౌడ్, నరేష్ గౌడ్, లాఉడ్య శీను, అమృ నాయక్, మధుల్ తండా మాజీ సర్పంచ్ దేవేందర్ చౌహాన్, చిలుక మహేష్, రాజేందర్, రాజమల్లు, తాళ్ల రాము, చిలుక నరేష్, అగు గంగుమల్లు, రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు

## అంగన్వాడికి ఫ్యాన్ విరాళమిచ్చిన సాయిబాబు



మేడ్చల్( ప్రశ్న న్యూస్) సాయిబాబా అభినందించిన అంగన్వాడి ఉపాధ్యాయుల వేసవి కాలంలో ఎండ నుంచి చిన్నారులు ఇబ్బందులు పడకుండా మండలంలోని శ్రీరంగవరం గ్రామంలోని అంగన్వాడి సెంటర్ కు కోటంగారి సాయిబాబు సీలింగ్ ఫ్యాన్ ను విరాళమిచ్చారు. ఈ సందర్భంగా సాయిబాబు మాట్లాడుతూ వేసవి కాలంలో పిల్లలు ఇబ్బందులు పడొద్దన్న ఉద్దేశంతో అంగన్వాడి సెంటర్ కు సీలింగ్ ఫ్యాన్ ను అందజేశామని తెలిపారు. ప్రస్తుతం ఎండలు దంచి కొడుతున్న తరుణంలో చిన్నారుల కోసం ఈ సీలింగ్ ఫ్యాన్ అందజేసినట్లు సాయిబాబు తెలిపారు. ఈ సందర్భంగా సాయిబాబును అంగన్వాడీ టీచర్స్, అంగన్వాడి సహాయకురాలు అభినందించారు.

## తెలంగాణ ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్ ను కలిసిన ఓయూ జేఏసీ చైర్మన్



ఓయు(ప్రశ్న న్యూస్) ఉస్మానియా యూనివర్సిటీ ఉపకులపతి ప్రొఫెసర్ కుమార్ విడుదల చేసిన సర్కులర్ ఉపసంహరించుకోవాలి అని ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్ ప్రొఫెసర్ ఇటుకల పురుషోత్తం ని గురువారం తన కార్యాలయంలో ఓయూ జేఏసీ చైర్మన్ కొత్తపల్లి తిరుపతి కలిసి వినతిపత్రం అందజేశారు. ప్రజాస్వామ్యబద్ధమైన విద్యార్థి నిరుద్యోగ శాంతియుత నిరసనలకి వ్యతిరేఖంగా ఓయూ రిజిస్ట్రార్ విడుదల చేసిన ఉత్తర్వులను ఉపసంహరించుకునే విధంగా కృషి చేయాలని ప్రొఫెసర్ పురుషోత్తం ని కోరారు.

## వేములవాడ దర్గా పై సామాజిక మాధ్యమాల్లో వస్తున్న వీడియో అవాస్తవం

- గతంలో వచ్చిన వీడియో ప్రస్తుత వీడియోలా
వైరల్ చేస్తున్న వారిపై చర్యలు తీసుకుంటాం
- వేములవాడ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ : వీరప్రసాద్



వేములవాడ,(ప్రశ్న న్యూస్) దక్షిణ కాశీగా పేరు గాంచిన, ప్రసిద్ధ శైవక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారి ఆలయంలో దేశంలో ఎక్కడా లేని విధంగా మత సామరస్యాన్ని చాటే విధంగా అనాదిగా వస్తున్న ఆచారంలో భాగంగా హిందువులు సైతం దర్శించుకొని తరించే పవిత్ర "దర్గా"కు తాళం వేసినట్లు ఇటీవల పలు సామాజిక మాధ్యమాల్లో తెగ చక్కర్లు కొడుతున్న వీడియో పూర్తిగా అవాస్తవమని,ఇది గతానికి సంబంధించిన వీడియో అని,ప్రజలెవరూ ఈ వదంతులు నమ్మొద్దని, అనవసరంగా కొందరు ఈమధ్యే జరిగిన వీడియో అని దర్గాకు తాళం వేసినట్లు పలు సామాజిక మాధ్యమాల్లో పోస్టులు చేస్తున్న వారిని గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని వేములవాడ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్ వెల్లడించారు.

## రాజీవ్ యువ వికాస పథకాన్ని గంగపుత్ర యువత సద్వినియోగం చేసుకోండి

### తెలంగాణ గంగపుత్ర సంఘం రాష్ట కార్యదర్శి టుంగుటూరి రాజేష్ ఖన్నా గంగపుత్ర



హైదరాబాద్(ప్రశ్న న్యూస్) తెలంగాణ ప్రభుత్వం నిరుద్యోగ యువతను దృష్టిలో ఉంచుకొని ఏర్పాటు చేసిన రాజివ్ యువ వికాస పథకాన్ని గంగపుత్ర నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ గంగపుత్ర సంఘం రాష్ట్ర కార్యదర్శి వరంగల్ గంగపుత్ర హౌసింగ్ సొసైటీ డైరెక్టర్ టుంగుటూరి రాజేష్ ఖన్నా గంగపుత్ర అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుచూ రాష్ట్ర ప్రభుత్వం వివిధ కార్పోరేషన్ ల ద్వారా రాజివ్ వికాస పథకాన్ని అమలు చేయటాన్ని తెలంగాణ గంగపుత్ర సంఘం హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యకంగా కృతజ్ఞతలు తెలుపుతూ ఈ పథకం ద్వారా 3 నుండి 4 లక్షల వరకు స్వయం ఉపాధి కోసం ఆర్థిక సహయం అందించడం అభినందనీయమన్నారు. కావున ఈ అవకాశాన్ని నిరుద్యోగ గంగపుత్ర యువత సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా బలపడాలని రాజేష్ ఖన్నా గంగపుత్ర యువతకు పిలుపును ఇచ్చారు.

## ఉచితంగా ఇంటి స్థలం ఇవ్వాలని సిపిఎం డిమాండ్

### అవసరమైతే జర్నలిస్టు లతో కలిసి స్థలాన్ని ఆక్రమిస్తం

### జర్నలిస్టుల నిరసన కార్యక్రమానికి సంఘీబావం తెలిపిన సిపిఎం



కొత్తగూడెం (ప్రశ్న న్యూస్) జర్నలిస్టులకు ఎటువంటి షరతులు లేకుండా పూర్తిగా ఉచితంగానే ఇండ్ల స్థలం ఇవ్వాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండు చేశారు. ఓ వైపు కార్పొరేట్ సంస్థలకు ఉచితంగా వేలాది ఎకరాలు ఇస్తున్న క్రమంలో ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేసే పాత్రికేయులు తమకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలంటూ ఇలా రోడ్డెక్కి నిరసన వ్యక్తం చేయడం దురదృష్టకరం అని అన్నారు. ప్రజాస్వామ్యంలో నాలుగో స్తంభమైన మీడియా ఈ రోజు న్యాయమైన డిమాండు కోరుతుంటే పట్టించుకోకపోవడంపై ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించాలని లేని పక్షంలో జర్నలిస్టులతో కలిసి స్థలాన్ని అక్రమిస్తామని హెచ్చరించారు. భవిష్యత్తులో జర్నలిస్టులు చేపట్టబోయే ప్రతీ కార్యక్రమానికి తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని హామీ ఇచ్చారు. నిరసన కార్యక్రమానికి సంఘీభావం తెలిపిన వారిలో పట్టణ కార్యదర్శి లిక్కి బాలరాజు, జిల్లా నాయకులు భూక్యా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రక్షిత మంచినీటి సరఫరా ను మండల ప్రత్యేక అధికారులుపర్యవేక్షించాలి

### క్రమం తప్పకుండా ఓవర్ హెడ్ ట్యాంక్ లను శుభ్రం చేయాలి

### లీకేజి ఉన్న తాగునీటి పైప్ లైన్ లకు మరమ్మత్తులు వెంటనే చేపట్టండి

### జిల్లా కలెక్టర్: సుమిత్ కుమార్



చిత్తూరు (ప్రశ్న న్యూస్)రానున్న వేసవి కాలం దృష్ట్యా రక్షిత మంచి నీటి సరఫరా పై ఆర్ డబ్ల్యూ ఎస్, పంచాయతీరాజ్, మున్సిపల్ శాఖల అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. జిల్లా సచివాలయం లోని సమావేశ మందిరంలో తాగునీటి సరఫరాకు ముందస్తు ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వేసవి కాలం ముందున్న సందర్భంగా తాగునీటి సమస్య తలెత్తకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని,ఇందులో భాగంగా ఓవర్ హెడ్ ట్యాంకులను క్రమం తప్పకుండా శుభ్రం చేయాలని, ఈ ప్రక్రియను మండల స్పెషల్ ఆఫీసర్లుపర్యవేక్షించాలన్నారు. దీనితో పాటు బహిరంగ మల మూత్ర విసర్జన జరగకుండా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. మండలంలో పంచాయతీరాజ్ ఏఈ, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ లు సమన్వయంతో పంచాయతీ సెక్రెటరీలు, ఇంజినీరింగ్ అసిస్టెంట్ ల సహాయంతో ఓవర్ హెడ్ ట్యాంక్ లను పరిశుభ్రం గా ఉంచాలని, బహిరంగ మల మూత్ర విసర్జన పై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. మార్చి నెల ఆఖరు లోపు ఓవర్ హెడ్ ట్యాంక్ లను శుభ్రం చేయాలని, ఈ కార్యక్రమాన్ని రానున్న మూడు నెలలు పాటు క్రమం తప్పకుండా కొనసాగించాలని, పరిశుభ్రం చేసిన అనంతరం జియో ట్యాగింగ్ తో ఫోటోలు సమర్పించాలన్నారు. తాగునీటి సరఫరా అయ్యే పైప్ లు మరమ్మత్తులకు గురి అయితే మురుగు నీరు కలసి కలుషితం అయ్యి వ్యాధులు ప్రభలే అవకాశం ఉన్నందున వెంటనే మరమ్మత్తులు చేపట్టాలన్నారు. జిల్లాలో గత 15 రోజుల వ్యవధిలో 308 చేతి పంపు లు మరమ్మత్తులకు గురైనట్లు గుర్తించగా 233 చేతి పంపు లను సరిచేశామని, 190 పైప్ లైన్ లీకేజి లను గుర్తించి మొత్తం అన్ని పైప్ లకు మరమ్మత్తులు చేపట్టామని, 225 పంపు సెట్ లు మరమ్మత్తులను గుర్తించి 221 పంపు సెట్ లకు మరమ్మత్తులు చేపట్టామన్నారు. ట్రాన్స్పోర్టేషన్ ద్వారా 4 మరియు టై అప్ ద్వారా 3 హ్యాబిటేషన్ లకు నీటి సరఫరా చేపట్టామన్నారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ తో పాటు జడ్పీ సీఈఓ రవికుమార్ నాయుడు, డిపిఓ సుధాకర్ రావ్, ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారులు ఇతర సంబంధిత అధికారులు హాజరయ్యారు.

## స్వాతంత్ర్య సమరయోధులు, అమరులు షహీద్ భగత్ సింగ్, రాజుగురు, సుఖదేవ్ లు 94 వ వర్ధంతి వాడవాడలా నిర్వహించండి

### యంయల్ పిఐ(రెడ్ ఫ్లాగ్)



విజయవాడ (ప్రశ్న న్యూస్ )దేశ స్వాతంత్ర్య కోసం తమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించిన అమరవీరులు షహీద్ భగత్ సింగ్, రాజు గురు, సుఖదేవ్ లు. నూగు నూగు మీసాలతో, నవ యవ్వన దశలో తమ పసి హృదయాలను దేశం కోసం రక్తతర్పణ చేశారు. తణ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించారు. బ్రిటిష్ సామ్రాజ్యవాదాన్ని గడగడలాడించారు. దేశ ప్రజానీకానికి విముక్తి కోసం, విదేశీ బానిస సంకెళ్ళను తుద ముట్టించేందుకు గద్దర్ పార్టీని ఏర్పాటు చేసి బ్రిటీష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాటం చేశారు. ఈ పోరాటంలో సంపూర్ణ స్వాతంత్ర్య కోసం, సమానత్వం కోసం, సామ్యవాదం కోసం పనిచేశారు. పార్లమెంట్ సమావేశంలో కుట్ర జరుగుతుందని, తమ గొంతును వినిపించేందుకు యావత్తు దేశ ప్రజానీకానికి తెలియచెప్పేందుకు పార్లమెంటులో బాంబుని విసిరిన యువకిశోరాలు. విప్లవ వీరులు షాహిద్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ లు. ఆనాటి బ్రిటిష్ పాలకవర్గం వీరిపై రాజ్య కుట్రల కేసులు పెట్టి, ఉరికంభం ఎక్కించి వారి ప్రాణాలను తీశారు. ఒక తెల్లవాడు పోయి, ఒక నల్లవాడు అధికారం చేపట్టినంత మాత్రాన ఈ దేశానికి స్వాతంత్ర్య సిద్ధించదని గొంతెత్తి నినదించిన విప్లవ వీరకిశోరాలు. దేశం కోసం రాజీధోరణీ కాకుండా దేశ సంపదను కాపాడాలని, విదేశీ వస్తువులను బహిష్కరించాలని, ఈస్టు ఇండియా కంపెనీ పాలనను తరిమికొట్టాలని,దేశ సార్వభౌమత్వాన్ని కాపాడాలని పోరాడిన అమరులు. వారి త్యాగాలు అజరామరం. ఆ అమరుల ఆశయాలను, లక్ష్యాలను కొనసాగించటమే నేటి యువత లక్ష్యం. నేటికీ విదేశీ, స్వదేశీ బడా కార్పొరేట్ కంపెనీలు దేశ ప్రజానీకాన్ని దోపిడీ గురి చేస్తున్నాయి. ప్రపంచ బ్యాంకు, అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ, క్రోనీ క్యాపిటలిజం పేరుతో, అప్పుల పేరుతో పెట్టుబడులు పెట్టి, షరతుల పేరుతో ప్రత్యక్షంగా, పరోక్షంగా దేశాన్ని పీల్చి పిప్పి చేస్తున్న దోపిడీ పాలకవర్గాలను తుదిముట్టించాలి. దేశ సంపదను, దేశ ప్రజలకు సమానంగా పంపిణీ చేయాలి. ఇందుకోసం మరో స్వాతంత్ర్య పోరాటం నిర్వహించాలి. మత ఉన్మాదం, బ్రాహ్మినీయ భావజాలం, మనువాదాన్ని అమలు చేయాలని చూస్తున్నా నేటి బిజెపి హిందుత్వ శక్తులను తరిమి కొట్టాలి. కులం పేరుతో, మతం పేరుతో, ప్రాంతీయ తత్వాలను, ఉన్మాదాలను రెచ్చగొడుతున్న, విభజించి పాలిస్తున్న బిజెపి ప్రభుత్వాన్ని ఓడించకపోతే దేశంలో లౌక్యతత్వం, సమన్యాయ పాలన, సమానత్వం సిద్ధించదు. ఇందుకోసం భగత్ సింగ్ 94వ వర్ధంతిని పురస్కరించిన దేశవ్యాప్తంగా వాడవాడలా అమరులు షహీద్ భగత్ సింగ్, రాజు గురు, సుఖదేవుల వర్ధంతులను నిర్వహించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## "కళ"కు కాదేదీ అనర్హమని నిరూపించిన ఓదెల నరేష్

- కవితల్లో సైతం రాణిస్తున్న వికలాంగుడు : ఓదెల నరేష్



వేములవాడ,(ప్రశ్న న్యూస్) కరీంనగర్ జిల్లా, గంగాధర మండలంలోని గర్షకుర్తి గ్రామానికి చెందిన వికలాంగుడు, వికలాంగుల హక్కుల సాధన సమితి కరీంనగర్ జిల్లాధ్యక్షులు ఓదెల నరేష్ పేరుకు వికలాంగుడైనా తనకు వస్తున్న వికలాంగుల ఫించన్ లోనే తనకున్న ఆర్థిక స్థోమతలో ఇప్పటికే ఎన్నో పలు సామాజిక సేవలను అందిస్తుండగా,కాదేదీ "కళ"కు అనర్హం అన్నట్లుగా శుక్రవారం "ప్రపంచ కవితల దినోత్సవం" సందర్భంగా తన హస్తం నుండి జాలు వారిన "ప్రేమ–ఆప్యాయతలు" కు సంబంధించిన ఓ కవితను యువత పలు సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేయగా తెగ చక్కర్లు కొడుతోంది. ఈ నేపథ్యంలో జిల్లాలోని పలువురు ప్రముఖులు, యువత వికలాంగుడు నరేష్ ప్రతిభను కొనియాడుతూ అభినందించారు.

# నిరుపేద విద్యార్థి ఉన్నత విద్యకు "మన చారిటబుల్ ట్రస్ట్" చేయూత

**- రూ.15 వేలు ఆర్థికసాయం అందజేత**




**వేములవాడ,(ప్రశ్న న్యూస్)** వేములవాడ పట్టణంలోని వాసవీ నగర్ కు చెందిన జిల్లా శ్రీనివాస్ కుమారుడు జిల్లా హర్షిత్ స్థానిక ఉజ్వల పబ్లిక్ స్కూల్లో 10 వ తరగతి చదువుతున్నాడు.స్కూల్ ఫీజు కట్టలేని పరిస్థితిలో ఉన్నారని,నిరుపేద కుటుంబ నేపథ్యమనే సమాచారం అందుకున్న "మన చారిటబుల్ ట్రస్ట్" సదరు హర్షిత్ ఫీజు రూ.15 వేలు కాగా ట్రస్ట్ సభ్యులు మంచాల శ్రీకాంత్ రూ.5 వేలు, ఏగిన కృష్ణ రూ.4 వేలు ఆర్థిక సహాయం అందించగా మిగిలిన రూ.6 వేలను "మన చారిటబుల్ ట్రస్ట్"పక్షాన నగదు ఆర్థిక సహాయం అందజేసి విద్యార్థి విద్యకు బాసటగా నిలిచి, మానవత్వాన్ని చాటుకున్నారు ట్రస్ట్ సభ్యులు. ఈ కార్యక్రమంలో మన చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# కాలంలో ఎన్నికలు నిర్వహించడం ఎంతో శ్రేయస్కరం

**- "ఒకే దేశం-ఒకే ఎన్నిక" ను క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లాలి**

**- భాజపా వేములవాడ అర్బన్ మండలాధ్యక్షులు : బుర్ర శేఖర్**



వేములవాడ, (ప్రశ్న న్యూస్) వేములవాడ అర్బన్ మండలంలోని చీర్లవంచ గ్రామంలో శుక్రవారం వేములవాడ అర్బన్ మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు బుర్ర శేఖర్ ఆధ్వర్యంలో "ఒకే దేశం-ఒకే ఎన్నిక" కార్యక్రమంపై సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిరిసిల్ల మున్సిపల్ మాజీ చైర్మన్ ఆడేపు రవీందర్ హాజరయ్యారు.



ఈ సందర్భంగా బుర్ర శేఖర్ మాట్లాడుతూ దేశంలో శాసన సభ, లోక్ సభ ఎన్నికలు ఒకే సారి నిర్వహించడం వల్ల రాష్ట్ర, దేశ వృధా ఖర్చులు తగ్గి అభివృద్ధి దిశగా ముందుకెళ్లేలా వెసులుబాటు ఉంటుందని,ఈ నేపథ్యంలో "వన్ నేషన్-వన్ ఎలక్షన్" కార్యక్రమం గురించి క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రజలను చైతన్య పరుచాలని భాజపా శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రం మహేష్ ,ప్రధానకార్యదర్శి శంకర్, ఉపాధ్యక్షులు జింక శ్రీనివాస్, బిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఎరుగొక్కుల రమేష్, తదితర భాజపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అగ్నిప్రమాదాల నివారణ చర్యలపై విద్యార్థులకు అవగాహన

**- అగ్నిమాపక అధికారి : అనిల్ కుమార్**



వేములవాడ, (ప్రశ్న న్యూస్) వేములవాడ పట్టణంలోని తెలంగాణ రాష్ట్ర గురుకుల సోషల్ వెల్ఫేర్ స్కూల్,కళాశాల(బాలురు)లో శుక్రవారం వేములవాడ అగ్ని మాపక అధికారి అనిల్ కుమార్



అధ్వర్యంలో విద్యార్థులకు అగ్ని ప్రమాదాలు సంభవించినపుడు తీసుకోవాల్సిన నివారణ చర్యల పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది రాజేంద్ర ప్రసాద్, చంద్ర శేఖర్, ఉపేందర్, ప్రేమ్ చంద్, కళాశాల ప్రిన్సిపాల్ సత్యనారాయణ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అన్నార్థుల ఆకలి తీర్చడం సామాజిక బాధ్యతగా భావిస్తున్నాం

**- "మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్" నిర్వాహకులు : డాక్టర్ మధు మహేష్**

**- గత 1428 రోజులుగా నిర్విఘ్నంగా అన్నదాన సేవలు**



వేములవాడ,(ప్రశ్న న్యూస్) వేములవాడ పట్టణానికి చెందిన "మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్" ఆధ్వర్యంలో కరోనా విపత్కర పరిస్థితుల రోజుల నుండి మొదలుకొని నిర్విరామంగా గత 1428 రోజులుగా వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామివారి ఆలయ పరిసర ప్రాంతాల్లోని యాచకులకు, భక్తులకు, (అన్నార్థులకు అన్నదాన సేవా కార్యక్రమాలను, నిరుపేద కుటుంబాలకు చెందిన పలువురు ప్రజలు ఆపదలో ఉన్నా,మెరుగైన వైద్య సేవల కోసం దాతల సహకారంతో అభాగ్యులకు బాసటగా నిలుస్తూ పలువురు ప్రముఖులు,ప్రజలు ప్రశంసలు కురిపిస్తున్నారు.శుక్రవారం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో భాగంగా లక్ష్మీ గణపతి కాంప్లెక్స్,రాజన్న, భీమేశ్వర ఆలయాల వద్ద పేదలకు అన్నదాన కార్యక్రమంతో పాటు వాటర్ బాటిల్స్ పంపిణీ చేయడం జరిగిందని,శుక్రవారం అన్నదాతలుగా జువ్వాడి స్నేహలత-వేంకటేశ్వరరావు దంపతులు,ప్రతాప స్వప్న- సంపత్ దంపతులు, నగుబోతు రవీందర్-జ్యోతి దంపతులు,గణాచారి మఠం శైలజ-సాంబశివు దంపతులు, దేవరాజు ఉమ బాలచందర్- రాజు దంపతులు,రామడుగు శ్రీలత,కొడుకులు కోడళ్లు: ప్రజ్ఞ- శరత్ చంద్ర దంపతులు,శిరీష- సాయిచంద్ర దంపతులు, శర్వాణి-రవిచంద్ర దంపతులు, హైదరాబాద్ వాస్తవ్యులు చిన్నారులు శ్రీహర్ష,సాయికృష్ణ ఉన్నారని, పేదలకు అన్నదాన కార్యక్రమానికి సహకారం అందించాలనుకునే దాతలు ట్రస్టు సభ్యులను సంప్రదించా లని,అన్నార్థుల ఆకలి తీర్చడం ఒక సామాజిక బాధ్యతగా భావించి, నిర్విరామంగా గత 1428 రోజులుగా అన్నదాన సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ట్రస్టు నిర్వాహకులు డాక్టర్ మధు మహేష్ వెల్లడించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మధు మహేష్, నాగుల చంద్రశేఖర్, వొడ్యాల వేణు, గజ్జెల శ్రీనివాస్, ప్రతాప నటరాజు, పసుల శ్రీనివాస్, సగ్గు రాహుల్, అరిసెల రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

# క్రికెట్ స్టేడియంలో రాజీవ్ గాంధీ విగ్రహా ఆవిష్కరణ ప్రోటోకాల్ పై స్పీకర్ కి పిర్యాదు



ఉప్పల్( ప్రశ్న న్యూస్) ఉప్పల్ లోని క్రికెట్ స్టేడియంలో ఏర్పాటు చేసిన రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరణ కార్యక్రమంలో ప్రోటోకాల్ పాటించని అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అసెంబ్లీ స్పీకర్ ప్రసాద్ కుమార్ కు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఫిర్యాదు చేశారు. సానుకూలంగా స్పందించిన స్పీకర్ వెంటనే చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.

# పరీక్షల మొదటి రోజు ప్రశాంతం



ధర్పల్లి(ప్రశ్న న్యూస్) నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల కేంద్రంలో ఆదర్శ పాఠశాలలో ధర్పల్లి మండలంలో పదో తరగతి చదువుతున్నరు 190 మంది విద్యార్థులందరికీ పరీక్ష సెంటర్లు ఏర్పాటు



చేయడం జరిగింది. ఎవరు ఆబ్సెంట్ కాలేదు తెలుగు పేపర్ అంతా ప్రశాంతంగా ముగిసింది అని ఎగ్జామ్స్ సెంటర్ చీఫ్ చంద్రకళ అన్నారు. 12:30 వరకు పదో తరగతి విద్యార్థులు పరీక్షలు రాసి వచ్చారు ఆదర్శ పాఠశాలలో ఒంటి గంటకు రెగ్యులర్ స్టూడెంట్స్ కు ఇబ్బంది ఏర్పడ్డది ఎందుకంటే స్కూలుకు గంట ముందే వచ్చి విద్యార్థులు రోడ్లపై ఎండలో నిలబడి గోస అనుభవిస్తున్నారు. పరీక్ష నడుస్తున్నంత సేపు ఆదర్శ పాఠశాలలకు ఎవరికి ప్రవేశం లేదు చిన్నపిల్లల స్కూల్ టైం చేంజ్ చేశారు కానీ ఇంకా కొంత చేంజ్ చేస్తే బాగుంటుందని అక్కడ చదువుకునే పిల్లల తల్లిదండ్రులు అంటున్నారు. చిన్నపిల్లల స్కూల్ టైం రెండు గంటలకు ప్రారంభించాలని కోరుతున్నారు. ఒకవేళ మీరు పై ఆదేశాలు మాకు రాలేవు మేము ఆదేశాలు వచ్చేంతవరకు ఊరుకుంటాము ఇలాగే చూస్తామంటే పిల్లలు ఎండలో నిలబడి ఎండ దెబ్బ తగలడం గ్యారెంటీ తగు చర్యలు తీసుకొని వారికి నీడను ఏర్పాటు చేయాలని ఎందుకంటే మోడల్ స్కూల్లోనే పదవ తరగతి పరీక్షలు నడుస్తున్నాయి వారికి మధ్యాహ్నం 12:30 గంటల వరకు పరీక్ష టైం ఉంది కాబట్టి వారు అంతకు ముందు మాత్రం వెళ్లరు ఈ చిన్న పిల్లల్ని రోడ్లపై నిలబెట్టకుండా ఏవైనా చర్యలు తీసుకోండి అని పిల్లల తల్లిదండ్రులు కోరుతున్నారు.

# పంచాయతీ పూర్వపు పంచాయతీ కార్యదర్శి సస్పెన్షన్ జిల్లా కలెక్టర్



చిత్తూరు (ప్రశ్న న్యూస్)బంగారుపాళ్యం మండలం గుండ్ల కట్ట మంచి గ్రామ పంచాయతీ పూర్వపు పంచాయతీ కార్యదర్శి, జె.జి.ఉమాపతి ని సస్పెన్షన్ చేస్తూ జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. వివరాల్లోకెళ్తే బంగారుపాళ్యం మండలం గుండ్ల కట్ట మంచి గ్రామ పంచాయతీ పూర్వపు పంచాయతి కార్యదర్శి, ప్రస్తుతము బంగారుపాలెం మండలము సంక్రాంతిపల్లి గ్రామ పంచాయతీ, వార్డ్ గ్రామ పంచాయతీ నిధులు రూ.3,68,441/-లు దుర్వినియోగము చేసినందులకు గాను వారిని పదవి నుండి తాత్కాలికముగా తొలగిస్తూ సస్పెన్షన్ జిల్లా కలెక్టర్, ఉత్తర్వులు జారీ చేసారు. సదరు మొత్తము రూ.3,68,441/-లు వారి నుండి రెవెన్యూ రికవరీ చట్టము మేరకు రికవరీ చేయుటకు తహశిల్దార్, బంగారుపాలెం వారిని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

# శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలి

**- జిల్లా ఎస్పీ : మహేష్ గీతే సాహెబ్**

**- జర్నలిస్టుల సమస్యలను ఎస్పీ దృష్టికి తీసుకెళ్లా...**

**- టియుడబ్ల్యూజె హెచ్-143 జిల్లాధ్యక్షులు : లాయక్ పాషా**

**- జిల్లా ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన జర్నలిస్టు సంఘం**



వేములవాడ,(ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీగా నూతన బాధ్యతలు స్వీకరించిన మహేష్ గీతే సాహెబ్ ను శుక్రవారం "తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం హెచ్-143" రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు లాయక్ పాషా,టెంజు అధ్యక్షులు ఇరుకుల ప్రవీణ్ అధ్వర్యంలో శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మహేష్ గీతే సాహెబ్ కు పూల మొక్కను అందజేసి,శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో జర్నలిస్టులకు పోలీసులకు అవినాభావ సంబంధం ఉంటుందని అన్నారు. ప్రజా సంక్షేమం,శాంతిభద్రతల పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.అనంతరం సంఘం జిల్లా అధ్యక్షులు లాయక్ పాషా మాట్లాడుతూ జిల్లాలోని జర్నలిస్టుల పలు సమస్యల తో పాటు వివిధ అంశాలను జిల్లా ఎస్పీ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే జిల్లా ప్రధాన కార్యదర్శి సామల్ల గట్టు తోపాటుగా వివిధ ప్రెస్ క్లబ్ ల అధ్యక్ష,కార్యదర్శులు,సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# ఇఫ్తార్ విందు కార్యక్రమాల్లో ఎమ్మెల్యే గళ్ళా మాధవి

**- ముస్లిం సోదర, సోదరిమణులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన ఎమ్మెల్యే మాధవి**



గుంటూరు ( ప్రశ్న న్యూస్)పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు సోదరభావం పెంపుతో పాటు మతసామరస్యానికి ప్రతీక అని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే మాధవి తెలిపారు. శుక్రవారం గుంటూరు 39వ డివిజన్ మారుతి నగర్ లో కొండబోయిన శ్రీను ఆధ్వర్యంలో మరియు గుంటూరు మున్సిపల్ కార్పోరేషన్ లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమాలకు ఎమ్మెల్యే గళ్ళా మాధవి ముఖ్య అతిధిగా హాజరయ్యి ముస్లిం సోదర,సోదరిమణులతో కలిసి దీక్ష విరమణ నమాజ్ లో పాల్గొన్నారు. అనంతరం ముస్లిం సోదర, సోదరిమణులకు ఎమ్మెల్యే స్వయంగా ఇఫ్తార్ విందును వడ్డించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అల్లాహ్ ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని ఆకాంక్షించారు.కఠినమైన ఉపవాస దీక్షల ద్వారా క్రమ శిక్షణ ఏర్పడుతుందన్నారు. సర్వమత సారం ఒక్కటేనని, మనుషులంతా సోదర భావంతో ఉండాలని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు.తాత్కాలిక మేయర్ గా షేక్ సజిల శుక్రవారం మున్సిపల్ కార్పోరేషన్ ప్రధాన కార్యాలయంలో శుక్రవారం బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఎమ్మెల్యే మాధవి ఈ కార్యక్రమానికి హాజరయ్యి,సజిలకు శుభాకాంక్షలు తెలిపారు.

# బి.ఎం.ఎస్ శంకర్ అన్న సేవలు మరువలేనివి

**- రాజేందర్ యాదవ్**



**కాప్రా(ప్రశ్న న్యూస్)** బి ఎం ఎస్ జీహెచ్ ఎంసీ యూనియన్ గ్రేటర్ హైదరాబాద్ నాయకుడు దివంగత నేత శంకరన్న కార్మిక లోకానికి చేసిన సేవలు చిరస్మరణీయమని బిఎంఎస్ యునియాన్ సీనియర్ నాయకుడు రిటైర్ ఏసీపీబత్తుల రాజేందర్ యాదవ్ అన్నారు. శుక్రవారం కాప్రా సర్కిల్ కార్యాలయంలో యూనియన్ సీనియర్ నాయకులు రవి,గంగాధర్ అధ్యక్షతన లో సంతాప సభ ను ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రేటర్ హైదారాబాద్ కార్మికుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేసిన గొప్ప నాయకుడు శంకరన్న అని ఆయన సేవలను కొనియాడారు, కులాలకు, మతాలకు అతీతంగా పనిచేస్తూ కార్మికుల గుండెల్లో స్థిరస్థాయిగా నిలిచిపోయిన కార్మిక నాయకుడు దివంగత నాయకుడు శంకరన్న అని అన్నారు. నేటికీ కార్మిక లోకం శంకరన్న లేరనే వార్తను జీర్ణించుకొలేక పోతున్నారని వాపోయారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు .ఈ కార్యక్రమంలో బిఎం ఎస్ నాయకులు, యాదగిరి, రాజు, వెంకటేష్, గిరిధర్, రాజు, కాప్రా సర్కిల్ అధికారులు తదితరులు పెద్ద ఎత్తున హాజరై నివాళులు అర్పించారు

# హైదరాబాద్‌లో రియల్ బూమ్

## - అద్దెలను మించిన ఇళ్ల ధరలు

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** హైదరాబాద్.. తెలంగాణ రాజధాని. విశ్వనగరంగా గుర్తింపు పొందింది. పదేళ్లలో గణనీయమైన అభివృద్ధి సాధించడంతో ఇక్కడికి కంపెనీలు క్యూ కడుతున్నాయి. దీంతో తెలంగాణతోపాటు ఆంధ్రప్రదేశ్, ఇతర రాష్ట్రాల నుంచి కూడా ఉద్యోగులు హైదరాబాద్‌లో స్థిరపడుతున్నారు. కొందరు అద్దెకు ఉంటుండగా, కొందరు ఇళుల కొనుగోలు చేస్తున్నారు.హైదరాబాద్‌లో ఇటీవలి కాలంలో ఇళ్ల ధరలు అద్దెలను మించి పెరిగాయని నివేదికలు చెబుతున్నాయి. 2025 మార్చి నాటికి, నగరంలోని స్థిరాస్తి మార్కెట్ గణనీయమైన వృద్ధిని సాధిస్తోంది, ముఖ్యంగా ఐటీ కారిడార్‌లు మరియు ఉన్నత స్థాయి రెసిడెన్షియల్ ప్రాంతాలైన గచ్చిబౌలి, మాదాపూర్, కొండాపూర్, హైటెక్ సిటీ వంటి ప్రాంతాల్లో ఈ ధోరణి స్పష్టంగా కనిపిస్తోంది. సాధారణంగా, హైదరాబాద్‌లో గత కొన్ని సంవత్సరాలుగా ఇళ్ల ధరలు స్థిరంగా పెరుగుతున్నాయి. 2024లో ఒక స్క్వేర్ ఫీట్ ధర సగటున రూ.5 వేల నుంచి రూ.10 వేల వరకు ఉండగా, 2025 నాటికి ఇది కొన్ని ప్రాంతాల్లో రూ.11 వేల నుంచి రూ.12,500 దాటింది. దీనికి ప్రధాన కారణాలు ఐటీ రంగ విస్తరణ, మెరుగైన మౌలిక సదుపాయాలు, నగరంలోకి వలస వచ్చే జనాభా పెరుగుదల.



### - అద్దెలు ఇలా..

అద్దెల విషయానికొస్తే, హైదరాబాద్‌లో అద్దె ధరలు కూడా పెరిగినప్పటికీ, ఇళ్ల ధరలతో పోలిస్తే అవి నిష్పత్తిలో తక్కువ వేగంతో పెరుగుతున్నాయి. గచ్చిబౌలిలో 2 బీహెచ్కే అపార్ట్‌మెంట్ అద్దె సగటున రూ.25 వేల నుంచి రూ.35 వేల వరకు ఉంటే, అదే ప్రాంతంలో ఇంటి కొనుగోలు ధర రూ.80 లక్షల నుంచి రూ.1.2 కోట్ల వరకు ఉంటోంది. దీని ఫలితంగా, రెంటల్(అద్దె ద్వారా వచ్చే ఆదాయం శాతం) సగటున 4 - 5% వద్ద ఉంటోంది, ఇది ఇళ్ల ధరల పెరుగుదలతో సమానంగా లేదు. ఈ పరిస్థితి కొనుగోలుదారులకు ఒక సవాలుగా మారుతోంది, ఎందుకంటే అద్దెకు ఇళ్లు తీసుకోవడం కంటే కొనడం ఖరీదైన ఎంపికగా మారింది. అయితే, ఈ ధరల పెరుగుదల నగర ఆర్థిక వ్యవస్థ బలంగా ఉందని, రియల్ ఎస్టేట్‌లో పెట్టుబడులకు ఇది ఇప్పటికీ ఆకర్షణీయమైన ప్రాంతంగా ఉందని సూచిస్తోంది.

### - ధరలు ఇలా..

హైదరాబాద్‌లో ఇళ్ల ధరలు నగరంలోని ప్రాంతం, సౌకర్యాలు, రియల్ ఎస్టేట్ డిమాండ్ ఆధారంగా మారుతూ ఉంటాయి. 2025 మార్చి నాటికి, నగరంలోని వివిధ ప్రాంతాల్లో ఇళ్ల ధరల వివరాలు ఇలా ఉన్నాయి.

### - హైటెక్ సిటీ, గచ్చిబౌలి, మాదాపూర్ (ఐటీ హబ్ ప్రాంతాలు)

స్క్వేర్ ఫీట్ ధర: రూ.8 వేలు - రూ. 12,500
2 బీ హెచ్ కే అపార్ట్‌మెంట్ ధర: రూ.75 లక్షలు - రూ. 1.2 కోట్లు
3 బీ హెచ్ కే అపార్ట్‌మెంట్ ధర: రూ. 1.2 కోట్లు - రూ. 2 కోట్లు
విల్లాలు (గేటెడ్ కమ్యూనిటీ): రూ. 2.5 కోట్లు - రూ. 5 కోట్లు
కారణం: ఐటీ కంపెనీల సామీప్యత, మెరుగైన మౌలిక సదుపాయాలు, మెట్రో కనెక్టివిటీ.

### - కొండాపూర్, కూకట్‌పల్లి (ఉప- ప్రాంతాలు):

స్క్వేర్ ఫీట్ ధర: రూ. 6 వేలు - రూ. 9 వేలు.
2 బీ హెచ్ కే అపార్ట్‌మెంట్ ధర: రూ.60 లక్షలు - రూ.90 లక్షలు
3 బీ హెచ్ కే అపార్ట్‌మెంట్ ధర: రూ. 90 లక్షలు - రూ. 1.5 కోట్లు
కారణం: ఐటీ హబ్‌కు దగ్గరగా ఉండటం, సాపేక్షంగా సరసమైన ధరలు.

### - బంజారా హిల్స్, జూబ్లీ హిల్స్ (ప్రీమియం ప్రాంతాలు):

స్క్వేర్ ఫీట్ ధర: రూ. 12 వేలు - రూ. 20 వేలు
2 బీ హెచ్ కే అపార్ట్‌మెంట్ ధర: రూ. 1.5 కోట్లు - రూ. 2 కోట్లు
3 బీ హెచ్ కే అపార్ట్‌మెంట్ ధర: రూ.2 కోట్లు - రూ. 3.5 కోట్లు
విల్లాలు/ఇండిపెండెంట్ హౌస్: రూ.5 కోట్లు - రూ. 15 కోట్లు
కారణం: లగ్జరీ జీవనశైలి, సెలబ్రిటీలు మరియు వ్యాపారవేత్తల నివాసం.

### - ఉప్పల్, ఔఆ నగర్, దిల్‌సుఖ్‌నగర్ (తూర్పు మరియు దక్షిణ హైదరాబాద్):

స్క్వేర్ ఫీట్ ధర: రూ.4,500 - రూ.7 వేలు
2 బీ హెచ్ కే అపార్ట్‌మెంట్ ధర: రూ.45 లక్షలు - రూ.70 లక్షలు
3 బీ హెచ్ కే అపార్ట్‌మెంట్ ధర: రూ.70 లక్షలు - రూ.1 కోటి
కారణం: సాధారణ మధ్యతరగతి కుటుంబాలకు అనుకూలం, మెట్రో విస్తరణ.

### - నాంపల్లి, అమీర్‌పేట్ (కేంద్ర హైదరాబాద్):

స్క్వేర్ ఫీట్ ధర: రూ.5 వేలు - రూ.8 వేలు
2 బీ హెచ్ కే అపార్ట్‌మెంట్ ధర: రూ.50 లక్షలు - రూ.80 లక్షలు
3 బీ హెచ్ కే అపార్ట్‌మెంట్ ధర: రూ.80 లక్షలు - రూ.1.3 కోట్లు
కారణం: వాణిజ్య కేంద్రాలు, రవాణా సౌలభ్యం.

# ముగ్గురు కన్న కొడుకుల

## కడసారి చూపు కోసం ఎదురు చూస్తున్న తల్లి



మేడ్చల్ (ప్రశ్న న్యూస్) ముగ్గురు కొడుకులకు జన్మనిచ్చి, సాకి, పెద్ద చేసి వారి కోసం జీవితాన్నే ఇచ్చిన కన్నతల్లి ఆ ముగ్గురు కొడుకుల కడసారి చూపు కోసం ఎదురు చూస్తోంది. బాపట్లకు చెందిన అస్మత్ తారా (81) కొన్నేళ్ల క్రితం నగరానికి వచ్చి తన ఐదు సంతానంతో జీవించింది. అయితే ఆమె ముగ్గురు కొడుకు మొహియుద్దీన్, తాజుద్దీన్, సిరాజుద్దీన్ ఆమె ఆలనా పాలనను మూడేళ్లుగా పట్టించుకోవడం మానేశారు. మరణించిన భర్త పెన్షన్‌ను ఆధారంగా చేసుకొని ఆమె మేడ్చల్‌లోని వృద్ధాశ్రమంలో ఒక్కర్తే జీవిస్తోంది. ఇప్పుడు షుగర్ పెరిగి ఎర్రగడ్డ సెయింట్ థెరిసాలో ఆమె వేళ్లు తీసేశారు. ఇంకా ఇన్ఫెక్షన్ పెరిగే అవకాశం ఉందని డాక్టర్లు చెబుతున్నారు. కాని ఇంతవరకూ కంటికి కనిపించని కొడుకుల కోసం ఆమె కన్నీరు మున్నీరుగా ఏడుస్తోంది. ఇలాంటి కొడుకుల కోసమా తాను బతికి ఉన్నది అని బాధ పడుతోంది. ఏ అధికారులకు ఈ బాధ చెప్పుకోవాలో తెలియక ఆస్పత్రిలో డాక్టర్లను అడుగుతూ ఉంటే చూపరులు కన్నీరు కారుస్తున్నారు. ప్రస్తుతం ఆమె బాగోగులను ఇద్దరు కుమార్తెలు చూసుకుంటున్నారు.

# బీజేపీపై పోరాటానికి చేతులు కలపనున్న కేటీఆర్, రేవంత్.?

## - స్టాలిన్ సమావేశమే వేదిక



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) సీఎం రేవంత్, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మధ్య ఏ అంశంలోనూ ఏకాభిప్రయం ఉండదని అనుకుంటారు. కానీ దక్షిణాదికి అన్యాయం విషయంలో ఇద్దరి మధ్య ఏకాభిప్రాయం వచ్చింది. స్టాలిన్ నేతృత్వంలో పోరాడేందుకు వారు సిద్ధమయ్యారు. నేడు చెన్నైలో నిర్వహిస్తున్న దక్షిణాది రాష్ట్రాలకు చెందిన కీలక పార్టీల నేతల సమావేశానికి రేవంత్ తో పాటు కేటీఆర్ కూడా హాజరవుతున్నారు. ఇరువురూ చెన్నైకి బయలుదేరి వెళ్లారు.

### - సీనియర్ నేతలతో కలిసి చెన్నైకి కేటీఆర్

భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆధ్వర్యంలో ప్రతినిధి బృందం చెన్నైకి వెళ్లింది. డీలిమిటేషన్ విధానంపై చర్చించేందుకు చెన్నైలో జరగనున్న దక్షిణాది రాష్ట్రాల సమావేశంలో పాల్గొననున్నారు. ఈ సదస్సులో ప్రస్తుత డీలిమిటేషన్ విధానం వల్ల దక్షిణాది రాష్ట్రాలకు జరుగుతున్న , భవిష్యత్తులో జరగబోయే నష్టాలను ఎండగడుతూ, ఈ అన్యాయాన్ని నివారించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై కేటీఆర్ ప్రసంగించనున్నారు. కేటీఆర్ నాయకత్వంలో పలువురు బిఅర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులతో కూడిన బృందం ఈ సమావేశంలో పాల్గొననుంది. ప్రస్తుత డీలిమిటేషన్ విధానం దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యాన్ని బలహీనపరుస్తుందని, దీని వల్ల దేశ ఆర్థికాభివృద్ధికి కీలక పాత్ర పోషిస్తున్న ఈ రాష్ట్రాలకు తీవ్ర నష్టం జరుగుతుందని కేటీఆర్ ఈ సందర్భంగా హెచ్చరించారు. ఆది నుంచి ఈ విధానాన్ని పూర్తిగా వ్యతిరేకిస్తున్న బీఆర్ఎస్, తన పార్టీ విధానాన్ని రేపటి సమావేశంలో వివరించనుంది. దక్షిణాది రాష్ట్రాలకు జరుగుతున్న అన్యాయాన్ని గుర్తించి, దాన్ని ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియజేస్తూ, ఈ అంశంలో అందరికన్నా ముందుండి పోరాడుతున్న పార్టీ భారత రాష్ట్ర సమితి అని కేటీఆర్ పేర్కొన్నారు. నేటి సమావేశం తర్వాత దక్షిణాది రాష్ట్రాలన్నీ ఏకతాటిపైకి వచ్చి, దేశ ప్రగతికి బాటలు వేసిన ఈ రాష్ట్రాల ప్రజల భవిష్యత్తు కోసం కలిసి నిలబడతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమావేశం దక్షిణాది రాష్ట్రాల ఐక్యతను బలోపేతం చేసి, కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న డీలిమిటేషన్ విధానంపై బలమైన వ్యతిరేకతను కేంద్రానికి చాటనుందని బీఆర్ఎస్ నాయకత్వం భావిస్తోంది.

### - స్టాలిన్ సమావేశంలో పాల్గొననున్న రేవంత్, మహేష్ కుమార్ గౌడ్

మరో వైపు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ హాజరవుతున్నారు. కర్ణాటక నుంచి డిప్యూటీ సీఎం శివకుమార్ హాజరవుతున్నారు. తెలంగాణ సీఎం కూడా హాజరవ్వాలని శుక్రవారమే నిర్ణయించుకున్నారు. స్టాలిన్ ఇండియా కూటమిలో కీలక నేత. ఆయన నిర్వహించే సమావేశానికి స్థాయి తగ్గకండా వెళ్లాలని హైకమాండ్ సూచించడంతో రేవంత్ కూడా వెళ్తున్నారు. ముందుగా పీసీసీ చీఫ్ ను పంపాలనుకున్నారు.ఇప్పుడు ఇద్దరూ వెళ్లనున్నారు.

### - బీజేపీపై కలసి పోరాడేందుకు వేదిక

ఇప్పుడు బీఆర్ఎస్ పార్టీ తెలంగాణలో కాంగ్రెస్ పై పోరాడుతోంది.మరో వైపు ఆ పార్టీ తో కలిసి బీజేపీపై పోరాడేందుకు సిద్ధమవుతోంది. ఇది తెలంగాణలో కొన్ని రాజకీయ సమీకరణాలను మార్చే అవకాశాలు ఉన్నాయి. ఇప్పటి వరకూ బీజేపీని బీఆర్ఎస్ పల్లెత్తు మాట అనడం లేదు. ఇప్పుడు కాంగ్రెస్ తోనూ కలిసి పని చేయాల్సిన పరిస్థితి వచ్చింది. దీన్ని బీఆర్ఎస్ ఎలా తన రాజకీయ విధానాలకు అనుగుణంగా మార్చుకుంటారన్నది ఆసక్తికరం.

# ప్రజా పంపిణీ బియ్యాన్ని తన్నుకు పోతున్న గద్దలు

- మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగుతున్న అక్రమ రేషన్ దందా
- అక్రమ రేషన్ దందాకు కేరాఫ్ అడ్రస్ నకరికల్లు
- కేజీ 10 కి కొని 50 కి అమ్మకం
- అధికారుల తనిఖీలు శూన్యం
- నెలసరి మామూళ్ళు మూడు లక్షల పైనేనట
- నెలకు 50 లక్షలకు పైనే ఆదాయం
- అధికార పార్టీ నాయకుల అండదండలు
- స్థానిక నాయకునికి లాభాల్లో వాటాలు




పల్నాడు జిల్లా బ్యూరో (ప్రశ్న న్యూస్) పల్నాడు జిల్లా నకరికల్లు లో అక్రమ రేషన్ దందా మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతుంది.ప్రభుత్వం పేద ప్రజలకు పంపిణీ చేస్తున్న రేషన్ బియ్యాన్ని కొంతమంది రైస్ మిల్లర్లు అడ్డదారుల్లో కొనుగోలు చేసి పాలిష్ పట్టి సన్న బియ్యం లో మిక్స్ చేసి అమ్ముతున్నారు.రేషన్ బియ్యాన్ని అడ్డదారుల్లో కేజీ 10 రూపాయలకు కొనుగోలు చేసి తిరిగి వాటిని సన్న బియ్యంతో కలిపి కేజీ 50 రూపాయలకు అమ్ముతున్నారు.ప్రజా పంపిణీ బియ్యాన్ని అక్రమంగా కొనుగోలు చేయడమే కాక మరోపక్క సన్నబియ్యంతో రేషన్ బియ్యాన్ని కలిపి సన్నబియ్యం అని కొనుగోలు చేస్తున్న ప్రజలను కూడా మోసం చేస్తున్నారు.మండల కేంద్రంగా ఐదు మండలాల నుండి రేషన్ బియ్యాన్ని సేకరించి నకరికల్లు లోని ఒక మిల్లుకు తరలిస్తున్నారు.అక్కడ పాలిష్ పట్టి ఎక్కడి ఎన్ని బస్తాలు పంపాలో ముందుగా వేసుకున్న ప్లాన్ ప్రకారం అక్కడకు చేరవేస్తారు.ఈ తతంగం అంతా నకరికల్లు లోని ప్రభుత్వ అధికారులకు తెలుసు. లోడ్ వచ్చే దగ్గర నుండీ తిరిగి లోడ్ వెళ్ళేది మొత్తం సమాచార ఎక్కడి నుండి వస్తుంది ఎక్కడికి వెళ్తుంది అనేవి అన్ని తెలుసు. కానీ ఏ అధికారి కూడా ఆ మిల్లు పై తనిఖీలు చేసి రేషన్ బియ్యాన్ని స్వాధీన పరచుకుని మిల్లు యజమానిపై కేసులు నమోదు చేసిన దాఖలాలు లేవనీ స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. .ఎందుకంటే ఒక్కోక్క శాఖకు ఒక శాఖ అధికారికి లక్ష,మరొక శాఖ అధికారికి లక్ష క్రింది స్థాయి అధికారికి యాభై వేలు,మరికొంత మందికి కలిపి లక్ష చొప్పున మామూళ్ళు ముట్టచెబుతున్నట్టు సమాచారం. పేద ప్రజలకు అందవలసిన బియ్యాన్ని దళారులు దోచుకుపోతుంటే అధికారులు చూస్తూ ఉండటంపై సర్వత్రా విమర్శలు గుప్పుమంటున్నాయి. కొన్ని ప్రాంతాల్లో భయం భయంగా రాత్రి వేళల్లో మాత్రమే అక్రమ రేషన్ సరఫరా చేస్తుంటే నకరికలలో మాత్రం పట్టపగలే ఎటువంటి భయం లేకుండా అక్రమం రేషన్ దందా నిర్వహిస్తున్నారు. మిట్ట మధ్యాహ్నం రెండు గంటల సమయంలో రైస్ మిల్లు గుడౌన్ లో 500 బస్తాలకు పైనే అక్రమ రేషన్ నిల్వ ఉంది అంటే ఈ వ్యాపారాన్ని ఎంత పకడ్బందీగా మేనేజ్ చేస్తున్నారో స్పష్టంగా అర్థమవుతుంది. మమ్మల్ని ఎవరు అడ్డుకునేది మా వ్యాపారానికి ఆటంకమే కలగదు అధికారులకు నాయకులకు నెల సరి మామూళ్ళు చెల్లించి వ్యాపారం చేసుకుంటున్నాం అని రైస్ మిల్లు యజమానులు బాహాటంగానే చెబుతున్నారు. విలేకరులు వార్తలు రాస్తే వారి మీద ఎలిగేషన్స్ తీసుకువస్తాం,డబ్బులు తీసుకుంటున్నారని ప్రచారం చేస్తాం,డబ్బులు డిమాండ్ చేశారని ప్రచారం చేసి కేసులు పెడతాం అని బెదిరిస్తున్నారు. అక్రమ రేషన్ రవాణా పై అక్రమ రేషన్ దందా పై ఎపి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్,పౌర సరఫరా శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఎప్పటి కప్పుడు దాడులు చేయిస్తూ అక్రమ రేషన్ రవాణాను అదుపులోనికి తీసుకురావాలని ప్రయత్నిస్తుంటే అధికారులు అక్రమ రేషన్ వ్యాపారులు కుమ్మక్కై విచ్చల విడిగా రేషన్ దందా చేస్తున్నారు. పేద ప్రజలకు చేరవలసిన బియ్యాన్ని ప్రజలకు చేరనివ్వకుండ రాబందులు తన్నుకు పోతుంటే అధికారులు అందుకు సహకరించట పై మండలం లో అధికారులపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నకరికల్లు లో జరుగుతున్న ఈ అక్రమ రేషన్ దందా పై పత్రికలలో వచ్చే వార్తకు అధికారులు స్పందించి అక్రమ రేషన్ దందా పై కొరడా విసురుతారో లేక జిల్లా స్థాయి అధికారులు చర్యలు తీసుకునే వరకు కళ్లకు గంతలు కట్టుకుని తిరుగుతారా అనేది వేచి చూడాలి.

మరింత కదనం మరింత సమాచారం. ఎక్కడి నుండి ఎక్కడకు ఎన్ని బస్తాలు, ఏ రోజు ,ఎన్ని క్వింటాలు, ఏ వాహనం, ఏ అధికారికి ఎంత అనేది పూర్తి సమాచారంతో త్వరలోనే కథనం..

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588